18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 30 డిసెంబర్ 2024 | పేజీలు 9

## మొదటి ప్రయోగ వేదిక నుండి పీఎస్ఎల్వీ-సి60 ప్రయోగానికి సర్వం సిద్ధం

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అంతరిక్షంలో మరో అద్భుత విన్యాసానికి రంగం సిద్ధం చేసింది, భవిషత్ భారతీయ అంతరిక్ష స్టేషన్ నిర్మాణం కోసం పరిశోధాత్మక ప్రయోగాలను మొదలు పెడుతుంది. ఇందులో భాగంగా శ్రీహరికోట లోని మొదటి ప్రయోగవేదిక నుండి ఈ నెల 30వ తేదీ రాత్రి 9 గంటల 58 నిమిషాలకు, పిఎస్ఎల్వి 'సి-60 రాకెట్‌ను ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ద్వారా 440 కిలోల బరువు కలిగిన స్పేడెక్సు మిషన్‌ను రెండు వేర్వేరు భాగాలుగా ప్రయోగిస్తున్నారు. ఈ స్పేడెక్సు మిషన్‌లో రెండు ఉపగ్రహాలు లాంటివి ఉంటాయి, అవి ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి వెళ్లిన తరువాత విడివిడిగా ఉండే రెండుమిషన్‌లు ఒకదానికొకటి కలుసుకుంటాయి. దీనిని సాంకేతికపరంగా డాకింగ్ సిస్టమ్ అంటారు. ఇది




విజయవంతమైతే ప్రపంచంలో భారత్ డాకింగ్ టెక్నాలజీ కలిగిన నాల్గవ దేశంగా నిలుస్తుంది. భూమికి 470 కిలోమీటర్ల తక్కువ దూరంలోని వృత్తాకారకక్షలో ఈ స్పేడెక్సు మిషన్ తిరుగుతూ డాకింగ్ పరిశోధనలు నిర్వహిస్తారు. భవిషత్‌లో ఇస్రో నిర్మించనున్న భారతీయ అంతరిక్షస్టేషన్‌కు యోమగాములు వెళ్ళినప్పుడు వారు వెళ్లిన మిషన్‌ను అంతరిక్ష స్టేషన్‌కు

మిగతా 2లో

## ఒక రోజు ముందుగానే ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ

**చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎన్‌టిఆర్ భరోసా ఫించన్లు జనవరి 1 వ తేది నూతన ఆంగ్ల సంవత్సరం తొలిరోజు కావడంతో ఒక రోజు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 2024 డిసెంబర్ 31వ తేదీ మంగళవారం ఉదయం 6గంటల నుంచి పెన్షన్ పంపిణీ చేపట్టాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీలో భాగంగా. చిత్తూరు జిల్లాలో జనవరిలో 2,67,240 మంది ఫించన్‌దారులకు 113.49కోట్ల రూపాయిలు పంపిణీ చేయవలసి ఉండగా డిసెంబర్ 31న వంద శాతం ఫించన్లు పంపిణీ చేయాలని అందుకు అనుగుణంగా అధికారులందరూ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జనవరి నెల ఫించన్లు ఒక రోజు ముందుగా 2024 డిసెంబర్ 31న ఇస్తున్న విషయాన్ని ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియ చేయాలని,అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది తప్పకుండా ఆరోజు ఉదయం 6 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఫించన్ పంపిణీదారులకు మొదటి 4గంటలలోపు పంపిణీ పూర్తిచేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని, ఎక్కడైనా ఏ ఒక్కపొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గత రెండు నెలలలో వివిధ కారణాలతో ఫించన్ తీసుకొని వారికి ఈ నెలలో 3 నెలలు మొత్తం ఫించన్ పంపిణీ చేయబడునన్నారు. నవంబర్ 2024 నెలలో జీవిత భాగస్వామి మరణించిన వారికి 236 మందికి ఈ నెలలో కొత్తగా ఫించన్ మంజూరు చేయడం జరిగిందన్నారు.డిసెంబర్ 31 వ తేదీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఏదైనా కారణం చేత తీసుకొని లబ్ధిదారులకు 2025 జనవరి 2వతేదీన వారి ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్‌లు పగడ్బందీగా పింఛన్ల పంపిణీ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

## జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు

- పట్టించుకోని స్వర్ణ టోల్ వే సిబ్బంది
- స్వర్ణ టోల్ వే సీనియర్ మెయింటినెన్స్ మేనేజర్ నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం
- జాతీయ రహదారిపై ఉన్న గుంతలపై దృష్టి సారించని స్వర్ణ టోల్ వే అధికారులు
- ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మెయింటినెన్స్ మేనేజర్
- జాతీయ రహదారిపై ఏర్పడ్డ గుంతల వల్ల నిత్యం ప్రమాదాలు
- మెయింటెనెన్స్ సీనియర్ మేనేజర్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న బాధితులు




**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారిపై నిత్యం ఏదో కారణంగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రధానంగా ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నెల్లూరు జిల్లా బుజబుజ నెల్లూరు నుండి తడ మండలం పన్నంగాడు వరకు జాతీయ రహదారిపై గుంతలు ఏర్పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ జాతీయ రహదారి సుమారు 110 కిలోమీటర్లు విస్తరించి ఉన్నది ఈ రహదారి సుమారు 23సంవత్సరాలుగా నేషనల్‌హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్వర్ణటోల్‌వే ప్రైవేట్ సంస్థ ఆదినంలో రోడ్డు విస్తరణ చేసి 3 టోల్ ప్లాజాలో నిర్మించి వాహనాల ద్వారా టోల్ రుసుం వసూలు చేస్తున్నారు. అయితే జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రయాణికులకు, వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వర్ణ టోల్‌వే అధికారులు చూడాల్సిన బాధ్యత ఉంది. కానీ దానికి విరుద్ధంగా స్వర్ణ టోల్ వే యాజమాన్యం నిర్వహిస్తుండడంతో వాహనదారులు, ప్రజలు జాతీయ రహదారి అధికారులపై, స్వర్ణ టోల్‌వే అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. సూళ్లూరుపేట జాతీయ రహదారిపై కోట పోలూరు క్రాస్ రోడ్ వద్ద ఆదివారం ఒక మోటర్ సైకిల్‌పై భార్య భర్త సూళ్లూరుపేటకి వస్తుండగా జాతీయ రహదారిపై మోటార్ సైకిల్ అదుపుతప్పి పడిపోవడంతో భార్య భర్తలకు తీవ్ర

మిగతా 2లో

## నూతన సంవత్సర వేడుకలకు ఎస్పీ మార్గదర్శకాలు

**కొత్త సంవత్సరాన్ని ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుందాం**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** డిసెంబరు 31 రాత్రి తిరుపతి నగరంతో పాటు జిల్లావ్యాప్తంగా రోడ్లులో చెక్ పోస్ట్‌లు, పికెట్‌లను ఏర్పాట్లు చేసి రాత్రి 10గంటల నుండి వాహనాలను తనిఖీ చేయడం ప్రారంభించి తెల్లవారుజాము వరకు కొనసాగుతుంది. వైన్ షాపులు, బార్‌లను ప్రభుత్వం నిర్దేశించిన నిర్ణీత సమయంలో మూసివేయాలి. గరుడ వారధి, యూనివర్సిటీ ఫ్లై ఓవర్‌లను డిసెంబర్ 31వ తేది రాత్రి 10 గంటలకు మూసివేయబడును. తిరుపతి పట్టాణంలో రోడ్ల పైన, ఫ్లైఓవర్ పైన నూతన సంవత్సర వేడుకలు నిషిద్ధం. స్పెషల్ డ్రైవ్‌లో బ్రీత్ ఎనలైజర్లకు పట్టుబడిన వ్యక్తులను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్‌కు పంపడం జరుగుతుంది. నూతనసంవత్సర వేడుకల సందర్భంగా సాంస్కృతికంగా కించపరిచేలా అశ్లీల నృత్య కార్యక్రమాలు, డిజే సౌండ్స్, రికార్డింగ్ డాన్స్‌లు నిర్వహించేందుకు అనుమతులు లేవు. నూతన సంవత్సర వేడుకలను సాకుగా చూపి బైక్‌లు, కార్లను రేసింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి 31.12.2024 - 01.01.2025 రాత్రి సమయంలో హెూటళ్లు, ఫంక్షన్ హాళ్లు, ప్రైవేట్ స్థలాలు, క్లబ్‌ల

మిగతా 2లో

## ప్రజలకు కల్తీలేని, శుచి, రుచికరమైన ఆహారాన్ని విక్రయించాలి

**కేంద్ర ఆయుష్, ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జయదేవ్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజలు తినే తినుబండారాల విక్రయదారులు, వీధి వ్యాపారులు అమ్మే ఆహార పదార్థాలు కల్తీ లేని, శుచి, రుచికరమైన ఆహారం ప్రజలకు విక్రయించాల్సిన బాధ్యత ఉందని వీధి వ్యాపారులకు, ఎఫ్‌బిఓలను ఉద్దేశించి పేర్కొన్న భారత ప్రభుత్వ కేంద్ర ఆయుష్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జయదేవ్ ఆదివారం ఉదయం స్థానిక తిరుపతి కలెక్టరేట్ నందు ఫుడ్‌సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ఆహారభద్రత ప్రమాణాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆహార భద్రత, ప్రమాణాల పై తినుబండారాల చిరువ్యాపారులు, వీధి వ్యాపారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న భారత ప్రభుత్వ కేంద్రఆయుష్, ఆరోగ్య,కుటుంబసంక్షేమశాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జయదేవ్, ఆత్మనిర్భర్ భారత్ కింద తిను బండారాలు అమ్మే చిరువ్యాపారులు, వీధి వ్యాపారులు పిఎం స్వానిధి వినియోగించుకుని స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలన్నారు.



## మొదటి ప్రయోగ వేదిక నుండి పి.ఎస్ఎల్వి-సి60 ప్రయోగానికి సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)



అనుసందానం చేయడం తిరిగి రావాలనుకున్నప్పుడు విడిపోవడం వంటి డాకింగ్ టెక్నాలజీ పై పరిశోధనలు నిర్వహించడానికి ఈ స్పేడెక్సు మిషన్ ను ఇస్రో ప్రయోగిస్తోంది, దీని వలన ఇస్రో ఎన్నో ప్రయోజనాలను పొందుతుంది. ఈ రోజు రాత్రి 8గంటల 58 నిమిషాలకు ఈ రాకెట్‌కు సంబందించిన కౌంట్ డౌన్ మొదలవుతుంది, 25 గంటల పాటు ఈ కౌంట్ డౌన్ కొనసాగుతుంది, ఈ సిరీస్‌లో ఇది 62వ రాకెట్ ప్రయోగం, ప్రయోగం అనంతరం 15 నిమిషాల తరువాత రాకెట్‌లోని కొద్దీ సెకండ్లు తేడాతో రెండు స్పేడెక్సు మిషన్లు కక్షలోకి ప్రవేశించడం జరుగుతుంది.

## నేడు ఎస్పీ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక రద్దు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేడు తిరుపతి ఎస్పీ కార్యాలయంలో జరిగే కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వల్ల రద్దు చేయడం జరిగింది. ఫిర్యాదులు, విన్నపములు చేయదలచిన వారు మీ పరిధిలోని ఫిర్యాదారులకు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చునని. ప్రజలు ఇది గమనించి సహకరించవలసినదిగా ఎస్పీ కార్యాలయము వారు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేయడమైనది.

## హామీలు అమలకు మరో పోరాటానికి సిద్ధం కావాలి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరులోని సి.ఐ.టి.యు కార్యాలయంలో ఆదివారం రోజు ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అనుబంధం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల హామీలు అమలుకు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి గూడూరు, వెంకటగిరి, నాయుడుపేట, సూళ్లూరుపేట, నుండి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరీ పుల్లయ్య ఆద్వర్యంలో నూతనంగా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా కమిటీ అధ్యక్షులు వి.చెంగయ్య, ఉపాధ్యక్షులుగా ఏ.రామయ్య, కార్యదర్శి బి.గోపీనాథ్, సహాయ కార్యదర్శి బి.పెంచల ప్రసాద్, పెంచలయ్య, కోశాధికారిగా సి.హెచ్ పలని, ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా మరో ఎనిమిది మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు సీనియర్ నాయకులు బి.పద్మనాభయ్య,గూడూరు పట్టణ మున్సిపల్ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు జోగి.శివకుమార్, పట్టణ కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు, బి.వి.రమణయ్య, ఎస్.సురేష్, నాయకులు పామంజి మణి, ఏ. ప్రసాద్,కె.లక్ష్మయ్య,ఎస్. ముకుంద పాల్గొన్నారు.




## జనసేనలోకి భారీ చేరికలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మాగండ్లపల్లి పంచాయతీలో ఆదివారం ఇతర పార్టీల నుండి జనసేన పార్టీలోకి సుమారుగా 200మంది కార్యకర్తలు జనసేన పార్టీ నాయకుడు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. ఆయన మాట్లాడుతూ మన నాయకుడు డిప్యూటీ సీఎం కొనిదెల పవన్ కళ్యాణ్ నిజాయితీ నిబద్ధతకు మారుపేరు గల నాయకుడని ప్రజలకు మౌలిక సదుపాయాల రూపకల్ప కుతన వంతు కృషి చేస్తున్న జనసేనపార్టీని బలోపేతం చేద్దామన్నారు. పంచాయతీలో న్యాయబద్ధంగాఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జనసేన నాయకులు శివకుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు విరూపాక్షలు మాట్లాడుతూ పార్టీలోకి రాకమునుపే నిస్వార్థంగా సేవ భావంతో ఎన్.వి.ఆర్‌ట్రస్ట్ స్థాపించిఎన్నో సేవాకార్యక్రమాలు చేసి నియోజకవర్గంలోనే చేతికి ఎముకలేని ట్రస్ట్ అధ్యక్షునిగా పలువురి మన్ననలు పొందిన మన వేణుగోపాల్ రెడ్డి జనసేన పార్టీలో చేరి నియోజకవర్గ ప్రజలకు ఎంతో సేవ చేయడానికిమన ముందుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలోచిన్నా రాయల్, నరేంద్ర రెడ్డి,నారాయణ రెడ్డి, పగడాల రమణ, నాగముని రెడ్డి, నరేష్ రాయల్, రెడ్డి రాయల్, మంజునాథ్ రెడ్డి, చలపతి, శ్రీనివాసులు రెడ్డి, జయపాల్ రెడ్డి,శంకర్ రెడ్డి, వెంకటరమణ రెడ్డి,వెంకట రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంఛార్జి వినుత కోటా ఏర్పేడు మండలం జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలతో వినుత కోటా గృహంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో పార్టీ బలోపేతంకి చెయ్యాల్సిన కృషి గ్రామాల్లో ప్రజలు సమస్యల పరిష్కారం, నాయకులకు, జనసైనికులకు అధికారం భాగస్వామ్యంలో అవకాశాలు, స్థానిక సంస్థల ఎన్నికలు 6నెలలు కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలు కోసం చేస్తున్నకృషి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్, మండల నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.




## జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు

(మొదటిపేజీ తరువాయి)

గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే జాతీయ రహదారిపై నిత్యం తిరిగే హైవే పెట్రోలింగ్ వాహనం అక్కడికి చేరు కోవాల్సి ఉండగా ఆ వాహనం సూళ్లూరుపేట పట్టణంలో తిరుగుతుండంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.దీంతో స్థానికులు గాయపడిన భార్య భర్తలను అంబులెన్స్ సహాయంతో సులూరుపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. ప్రతి టోల్ ప్లాజాకు ఒక అంబులెన్స్, క్రేన్, నిత్యం హైవేపై తిరిగే హైవే పెట్రోలింగ్ వాహనాలు ఉంటాయి. అయితే సూళ్లూరుపేట టోల్ ప్లాజాలో ఉండే పెట్రోలింగ్ వాహనం హైవే మీద తిరగకుండా సూళ్లూరుపేట పట్టణంలోనే ఎక్కువగా ఉండటం ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగితే వెంటనే అక్కడికి చేరుకొని ప్రమాదానికి గురైన వారిని వారి అంబులెన్స్ సహాయంతో ఆసుపత్రికి తరలించాలి అంతేకాకుండా రోడ్డుపై ట్రాఫిక్‌కు ఇబ్బంది అయితే వెంటనే క్రేన్ సహాయంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులేకుండా తగుచర్యలు తీసుకోవలసిన బాధ్యత స్వర్ణ టోల్‌వే సిబ్బందికి, పెట్రోలింగ్ వెహికల్ సిబ్బందికి ఉంది. కానీ ఈ పెట్రోలింగ్ వెహికల్ జాతీయ రహదారిపై ఉండకుండా అక్కడ పని చేసే ఉద్యోగస్తులకు భోజనాలు, డ్యూటీదిగి వెళ్లే వారి ఇంటిదగ్గర వదిలి పెట్టడం, స్వర్ణ టోల్‌ప్లాజా అధికారుల అవసరాలకు వాడుకుంటున్నట్లు సమాచారం. దీనికి నిదర్శనం ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదానికి హైవే పెట్రోలింగ్ వాహనం ఆలస్యంగా రావడమే దీనికి నిదర్శనం. ఈ హైవే పెట్రోలింగ్ వాహనం ప్రమాదం జరిగిన తర్వాత ఆలస్యంగా రావడంతో అక్కడ ఉన్న ప్రజలు సిబ్బందిపై అసహ్యించుకున్నట్లు సమాచారం. దీనికి అంతటికి కారణం స్వర్ణ టోల్ వే సీనియర్ మెయింటినెన్స్ మేనేజరే కారణమని అర్థమవుతుంది. రెండు రోజుల క్రితం మనుబోలు మండలంలోని కొమ్మలపూడి జాతీయ రహదారి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ఆ రోడ్డు ప్రమాదంలో వాకాడు మండలానికి చెందిన దేవేంద్ర అనే యువకుడు కొమ్మలపూడి బ్రిడ్జి వద్ద లారీ ఆగి ఉండడంతో స్కూటర్లో వస్తూ గుంతలను గమనించకుండా లారీని ఢీకొని అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. 15 రోజుల క్రితం మనుబోలుకు చెందిన శాంతి సేవా సంస్థ స్వచ్ఛంద సేవకుడు ఆనంద్ ఆటోలో వస్తూ కొమ్మలపూడి వద్ద రోడ్డు మరమ్మత్తులు, రహదారిపై పెద్ద గుంతలమూలంగా ఆటో గుంతలో పడడంతో ఆనంద్ తలకు తీవ్రమైన గాయాలపాలై కోమాలో కొట్టుమిట్టలాడుతున్నాడు. వీటన్నిటికీ కారణం స్వర్ణటోల్‌వే మెయింటెనెన్స్ సీనియర్ మేనేజర్ నాగరాజు కారణమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మెయింటినెన్స్ సీనియర్ మేనేజర్ నిర్లక్ష్యం వల్ల రహదారిపై ప్రయాణించే వాహనదారులు ప్రయాణికులు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ నాగరాజు పేరుకే సీనియర్ మేనేజరే కానీ అతను చేయవలసిన పనులు ఒక్కటీ కూడా సరిగా చేయడం లేదని అసలు జాతీయ రహదారిపై ఉన్న సమస్యలను పట్టించుకోవడంలేదని, ఆఫీసు కార్యాలానికే పరిమితం అవుతున్నాడని, వాహనదారుల సమస్యలను పట్టించుకోవడంలేదని బుజబుజ నెల్లూరు నుండి పన్నంగాడు వరకు జాతీయ రహదారి అధ్వానంగా ఉన్నప్పటికీ వాహనదారులు ఎలా పోతే నాకేమీ అనే రీతిలో వ్యవహరిస్తున్నట్లు ప్రజలు వాహనదారులు ఆరోపిస్తున్నారు. మనుబోలు మండలం కొమ్మలపూడి జాతీయ రహదారి వద్ద బ్రిడ్జి మరమ్మత్తులు పనులు సుదీర్ఘంగా చేయడం కేవలం ఈ మెయింటినెన్స్ సీనియర్ మేనేజర్ నాగరాజు కారణం అని అంతేకాకుండా నెల్లూరు నుండి తడ వరకు జాతీయ రహదారిపై ఉన్న సమస్యలకు ఇతనే కారణమని ఇతనపై నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు, సంబంధిత పోలీస్ శాఖ ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి జాతీయ రహదారిపై ఉన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అతనిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రమాదాల గురైన బాధ్యతలు, ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు.



## బీజేపీ మండల అధ్యక్షుడుగా జనార్దన్ నాయుడు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** బిజెపి మండల అధ్యక్షుడిగా ఎన్ఆర్.కమ్మపల్లి చెందిన జనార్దన్‌నాయుడు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆదివారం రాయలచెరువు కట్ట సమీపంలోని రాయల మండపంలో బిజెపి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది. ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తాను శాయి శక్తుల కలసి పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకలకు ఎస్పీ మార్గదర్శకాలు

(మొదటిపేజీ తరువాయి)

యొక్క నిర్వాహకులు ముందుగానే అనుమతి మంజూరు కోసం జిల్లా ఎస్పీకి దరఖాస్తు చేసుకోవాలి. అనుమతి తీసుకోని యెడల చట్ట రీత్యా చర్యలు తీసుకోనబడును. జనవరి, సంక్రాంతి పండుగ పర్వదినాల్లో జూదం, మట్కా, కోడి పందాలు, రికార్డింగ్ డాన్స్, అశ్లీల నృత్యాలకు అనుమతి లేదు. నిర్వహిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు, చేయబడతాయి. నూతన సంవత్సరం రోజు (అర్ధరాత్రి) 1వరకు ఈవెంట్‌లు/కార్యక్రమాలు నిర్వహించబోవు హోటళ్లు, ఫంక్షన్ హాళ్లు, ప్రైవేట్ స్థలాలు, క్లబ్‌లు ఈవెంట్ నిర్వాహకులు బయటకు/లోపలికి వచ్చే మార్గాలలో మరియు పార్కింగ్ ప్రాంతాలలో ఖచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. నిర్వాహకులు, మేనేజ్మెంట్ వారు బాధ్యతగా వారు నిర్వహించబోవు కార్యక్రమాల వద్ద భద్రత అదుపులో ఉండేందుకు తగు సిబ్బందిని వారే నియమించుకోవాలి. కార్యక్రమ వేదిక వద్ద ఎటువంటి బాణ సంచా/ పేలుడు పదార్థాలు అనుమతించరాదన్నారు. సదరు విషయాన్ని కస్టమర్లకు ముందుగా హెచ్చరిస్తూ తెలియపరచాలి. కార్యక్రమంలో వేయు దుస్తులు, చేసే నృత్యాలు, మాట్లాడే విధానాల యందు ఎటువంటి అశ్లీలత ఉండకూడదు. ఏ ప్రదర్శనలోనూ అశ్లీలత, నగ్నత్వం ఉండకూడదు. వేడుకలు జరుగు ప్రదేశములో సామర్థ్యానికి మించి పాస్‌లు/టికెట్లు/కూపన్‌లు మంజూరు చేయరాదన్నారు. ఇది శాంతిభద్రతల సమస్యకు దారితీయవచ్చు. నూతన సంవత్సర వేడుకలలో మత్తు పదార్థాలు, గంజాయి, డ్రగ్స్ లేదా నార్కోటిక్స్ మరియు సైకోట్రోపిక్ పదార్థాలను ఉపయోగించకూడదు. వీటికి ప్రోగ్రామ్ నిర్వాహకులు భాధ్యత వహించాలి. మేనేజ్‌మెంట్‌లు వాటిని నిరోధించడంలో విఫలమైతే అది నిర్వహణ లోపంగా భావించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును. నిర్వాహకులు ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా కార్యక్రమ ప్రాంగణంలో క్రమబద్ధమైన పార్కింగ్‌ను చూసుకోవడానికి, అలాగే ప్రవేశ, నిష్క్రమణ మార్గాల ద్వారాల ముందు ట్రాఫిక్‌ను నియంత్రించడానికి తగిన సంఖ్యలో సెక్యూరిటీ గార్డులను తప్పనిసరిగా నిర్వాహకులే నియ మించాలి. ప్రభుత్వం వారు అనుమతించిన సమయం వరకూ మాత్రమే హోటల్ వారు మద్యాన్ని సరఫరా చేయాలి.

విదేశీయులు ఎవరైనా ఈవెంట్‌కి హాజరైన యెడల పోలీసు వారికీ తప్పనిసరిగా సమా చారం ఇవ్వాలన్నారు. శాఖ, అగ్నిమాపక శాఖ వారి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. బహిరంగ ప్రదేశాలలో మద్యము సేవించి, ప్రజానికానికి ఎలాంటి ఇబ్బంది కలిగించరాదు. అట్లు చేసిన వారిపై తగుచర్యలు తీసుకుంటామన్నారు. నిర్వాహకులు విధిగా క్రింద పేర్కొనబడిన నియమ నిబందనలను అన్ని స్టార్ హోటల్స్, క్లబ్స్, బార్స్, కార్యక్రమాలు నిర్వహించే ప్రాంగణాల ప్రవేశ ద్వారాల వద్ద, లోపల అందరికీ కనిపించే విధముగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి. మద్యం సేవించి వాహనం నడిపితే చట్టం ప్రకారం వాహ నాలు సీజ్, రూ.10వేలు జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ 3 నెలలు, అంతకంటే ఎక్కువ కాలం లేదా శాశ్వతంగా లైసెన్స్ కెన్సెల్ చెయడం జరుగుతుందన్నారు. మైనర్లు వాహనం నడపకూడదదన్నారు. మైనర్లు ఎవరూ వాహనాలు నడపకుండా తల్లి దండ్రులు, వాహన యజమానులు భాధ్యత తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా మోటార్ సైకిల్‌పై ట్రిపుల్ రైడింగ్ వెళ్ళకూడదన్నారు. ద్విచక్ర వాహనాల సైలెన్సర్‌లను తొలగించకూడదన్నారు. శబ్ద కాలుష్యాన్ని నివారించాన్నారు. వాహనాలను ఓవర్ స్పీడ్‌లో నడపడం, ప్రమాదకరమైన డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో రేసింగ్ చేయడం వంటివి చట్టం ప్రకారం శిక్షార్హులవుతారు.

## గిరిజన కాలనీలో దుప్పట్లు పంపిణీ

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చిల్లకూరు సమీపంలోని శారదానగర్ ప్రాంతంలో ఉన్న గిరిజన కాలనీలో పీపుల్ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్టు అద్వర్యంలో గిరిజనులకు దుప్పట్లు, చీరలు, ఇతర దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ట్రస్టు అద్యక్షుడు పోతు గుంట మల్లికార్జున్ మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా తగినంతలో పేదలకు సేవ చేయడంలో సంతృప్తి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గం రైతు ప్రధాన కార్యదర్శి కొండా రామచంద్రా రెడ్డి, టీడీపీ నాయకులు బెల్లంకొండ రాజా, గెద్ది మధు, కొట్టు సురేష్, బాల రమణయ్య, ట్రస్టు కార్యదర్శి విజయమ్మ, శంకర్‌లు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం,చిల్లకూరు దళితవాడలోని శంకరమ్మ అనే పేద మహిళ అనారోగ్యంతో ఆదివారం ఉదయం మరణించింది. ఆమెకు ఎవరూ లేకపోవడంతో ఎట్టుబడి ఖర్చుల నిమిత్తం రూ. 10వేలను రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు వెంటనే స్పందించి, గ్రాస్తుల ద్వారా అందించారు. అనేక విధాలుగా నిస్వార్థంతో పేద ప్రజలను ఆదుకుంటున్న ట్రస్టు అధినేత శ్రీనివాసులు నాయుడుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## నిరుపేద గిరిజనులకు దుప్పట్ల పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని నెల్లటూరు చెరువు కట్ట మింద నివాసం ఉంటున్న గిరిజనులకు, వృద్ధులు, వితంతువులకు కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. దాత పడకండ్ల పురుషోత్తమ రావు మాట్లాడుతూ చలి కాలం, గత నెల నుండి వర్షాలు కురుస్తుండడంతో చలికి, వర్షాలకు పేద ప్రజల ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రసంశనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరీ అత్తి మంజరి గోపాల్, పర్వతాల రమేష్, పేయ్యల రమణయ్య, పల్లం గురవయ్య, తుమ్మతోటి శంకరయ్య, కంట్ల కళ్యాణ్ పాల్గొన్నారు.



## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతో సాధ్యమని రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి అన్నారు. కార్వేటినగరం మేజర్ పంచాయతీలోని 92 పోలింగ్ బూత్‌లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్. వి.ఎం.థామస్ ఆదేశానుసారం కార్వేటినగరం 92వ బూత్‌లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ దస్తగిరి, డేటా అనాలసిస్ట్ కిషోర్, వార్డు సభ్యులు నియాజ్ పాల్గొన్నారు.



## తండ్రి జ్ఞాపకార్థం మాజీ ఎమ్మెల్సీ అన్నదానం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు తన తండ్రి దివంగత నారాయణప్ప జ్ఞాపకార్థం ఆదివారం మండల కేంద్రంలోని అన్న క్యాంటీన్లో అన్నదాన కార్యక్రమం జరిపించారు. పేదలకు ఒక్కపూట ఆకలి తీర్చడానికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లో ఒకరోజు పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ విఎం.థామస్ ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండలం ఇనాం కొత్తూరు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు ఆదివారం ముమ్మరంగా జరిగింది. ఆయనగారి పల్లిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి పలువురు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును పొందిన వారికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పుత్తూరు ధర్మారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పుల్లూరు ఢిల్లీ రెడ్డి, సురేష్ రెడ్డి, గజేంద్ర రాజు, కొమరగుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, ధన యాదవ్, సాయికుమార్, మునిరత్నం రెడ్డి, పురుషోత్తమ రాజు, యుగంధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# జగన్ అవినీతి వల్లే ప్రజలపై విద్యుత్ చార్జీల భారం

### ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** గతవైసిపి ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి వల్లే ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడిందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అవినీతి వల్లే విద్యుత్ ఛార్జీలు పెరిగాయని ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యుత్ ధరలపై వైసీపీ నాయకులు ధర్నాలు నిర్వహించడం సిగ్గుచేటన్నారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో జగన్ పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై 32వేల కోట్ల రూపాయలు భారం మోపడం జరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కొరతను సృష్టించి బహిరంగ మార్కెట్లో అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేసి రాష్ట్రానికి రూ. 2700 కోట్లు నష్టం వచ్చేలా చేశారని ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజలకు దగ్గర కావాలని వైసిపి ప్రభుత్వం ఈ పన్నాగం పన్నారని ప్రజలు ఇదంతా గమనిస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో వైసిపి ప్రభుత్వం గతంలో చేసిన దుర్మార్గపు పనులను రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని వారు చేసిన మోసాలను ప్రజలు దృష్టిలో పెట్టుకొని రాష్ట్రం నుండి వైసీపీని తరిమికొట్టే స్థితికి వస్తుందన్నారు. పోలవరం జల విద్యుత్ కేంద్రం పూర్తి చేయకపోవడం వల్ల రాష్ట్రానికి రూ. 4737కోట్లు నష్టం జరిగిందని, సెకి ఒప్పందం వలన సంవత్సరానికి 3850 కోట్లు చొప్పున 30 సంవత్సరాలకు ప్రజలపై భారం మోపారని దీనికి కారణంగానే జగన్మోహన్ రెడ్డిపై కేసు నమోదు అయిందని, 2014లో నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ ఉత్పత్తిని పెంచి పేదలకు 200 యూనిట్లకు ఉచితంగా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా టిడిపి అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్ పెళ్ళకూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య సూళ్లూరుపేట మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కుక్కు శంకరయ్య, తడ టిడిపి మత్స్యకార నాయకులు బొమ్మన పళని, సెల్వం ఏజీ కిషోర్ పచ్చవ మాధవ నాయుడు అలవల శ్రీనివాసులు పీకే శ్రీనివాస్ సన్ ప్రసాద్ నాయుడు రాజేంద్రప్రసాద్ రామ్మూర్తి శ్రీధర్ మరియు టిడిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారి మెట్టు వ్యాపారుల పోరాటం న్యాయమైంది

### సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీవారి మెట్టు చిరు వ్యాపరసుల పోరాటం న్యాయమయిందేనని సీఎం చంద్రబాబు నాయుడు తక్షణమే సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు తెలిపారు. ఆదివారం శ్రీవారి మెట్టు చిరు వ్యాపారుల దీక్షలు దీక్షలు 132వ రోజుకు చేరుకోవడంతో ఆయన దీక్షలకు మద్దతు తెలిపి సంఘీభావం తెలిపారు. సిపిఎం మాజీ రాజ్యసభ్యులు పెనుమల్లి మధు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులు 30 కుటుంబాలకు పైగా ఎన్నో ఏళ్లగా వ్యాపారం చేసుకుంటూ జీవనంసాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం వీరిని అక్కడ వ్యాపారం చేసుకొనివ్వకుండా అధికారులు అడ్డు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో టిటిడి పరిపాలనా భవనం వద్ద దీక్షకు దిగినట్టు తెలిపారు. చిరువ్యాపారస్తులకు న్యాయం చెయ్యాలని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌తో పాటు టిటిడి చైర్మన్, ఈఓ, అడిషనల్ ఈఓల దృష్టికి తీసుకు వెళ్ళినా ఇప్పటి వరకు స్పందించకపోవడం చాలా దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తె తమ జీవితాలు ఎంతో ఆనందంగా ఉంటుందని భావించిన తమకు నిరాశే ఎదురైందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలతో పాటు టిటిడి అధికారులు స్పందించి శ్రీవారి మెట్టు చిరు వ్యాపారస్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరగని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాన్ని ఉధృతం చేస్తామని టీటీడీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి మెట్ల చిరు వ్యాపారస్తుల సంఘం నాయకులు యుగంధర్ చిట్టిబాబు మధు చిరంజీవి పెంచలయ్య ప్రకాష్ రామ్మూర్తి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై విచారణ

**గూడూరు, మేజర్‌న్యూస్:** డివిజన్ పరిధిలోని చిల్లకూరు మండలంలో జరిగిన నిధుల దుర్వినయోగంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన విచారణలో గతంలో చిల్లకూరు ఎంపిడిఓగా పని చేసిన విష్ణ చిరంజీవి, ఎఓ, సీనియర్ సహాయకులను విచారణ చేఇసనట్లు తెల్సింది. 2023 సంవత్సరంలో చిల్లకూరు మండలంలో పారిశుధ్య పనుల పేరుతో దాదాపు 40 లక్షల రూపాయలు దుర్వినియోగం చేసినట్లు ఫిర్యాదు చేశారు. అప్పట్లో ఎంపిడిఓగా ఉన్న విష్ణు చిరంజీవి , ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు నిధులు ఖర్చు చేయకుండానే చేసినట్లు నమోదు చేసి స్వంత ఖాతాకు నిదులు పక్కదారి పట్టించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దానిపై అప్పట్లో ఆర్డో విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. దాని తర్వాత ఎంపిడిఓపై కమిషనరేట్ నుంచి విచారణకు ఆదేశాలు వచ్చినట్లు తెల్సింది. అప్పట్లో కార్యాలయ ఎఓ శ్రీనివాసరావు, సీనియర్ సహాయకులుని కూడ జిల్లా పరిషత్‌కు పిలిచిన సిఇఓ విద్యారమ, డిఎల్‌పిఓ తిరుపతి సుశీలమ్మలు వీరిని విచయారణ చేసినట్లు తెల్సింది.

# వెంకటరత్నం సేవలు మరువలేనివి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** వెంకటరత్నం చేసిన సేవలు అభినందనీయమని మాజీ ఎంఈఓ ఆంజనేయులు అన్నారు. కార్వేటినగరం మండలం ముక్కరవానిపల్లి పంచాయతీ పరిధిలోని గంగమాంబాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వెంకటరత్నం పదవివిరమణ సన్మాన కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు బాబు అధ్యక్షతన జరిగింది. మాజీ ఎంఈఓ మాట్లాడుతూ విధి నిర్వహణలో 36సంవత్సరాలు పాటు అంకితభావంతో పనిచేశారన్నారు. మాజీఎంఈఓ హేమాద్రినాయుడు మాట్లాడుతూ స్వగ్రామం కావడంతో పాఠశాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఉపాధ్యాయులు, విద్యార్థులకు సేవలు అందించారని వాటిని మరువలేమని పేర్కొన్నారు. అటుతల్లిదండ్రులతోనూ విద్యార్థులతోనూ గ్రామస్తులతో స్నేహితుడుగా మెలిగారన్నారు. వెంకటరత్నం పాఠ్యాంశాన్ని బోధించేటప్పుడు విద్యార్థులతో స్నేహభావంతో బోధనలు చేశావని అన్నారు, మధుసూదన్ రెడ్డి కేసులు మాట్లాడుతూ మధుసూదన్ రెడ్డి, కేశవులు మాట్లాడుతూ సైన్స్ సబ్జెక్టులో పదోతరగతి ఫలితాల్లో 100% ఫలితాలు సాధించారని గ్రామస్తుల సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని, కార్వేటినగరం ఎస్ఆర్‌పురం పుత్తూరు తిరుపతి మండలాల నుంచి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పదవీ విరమణ చెందిన వెంకటరత్నం ను పాఠశాల సిబ్బంది, ఏపీటీఎఫ్, యుటిఎఫ్, ఎస్‌టియు సంఘ నాయకులు, వేణుగోపాల్ కిరణ్ గోవిందయ్య పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం....

## - ఎమ్మెల్యే పులివర్తి నాని

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఆదివారం రాయలచెరువు 13వ జాతీయ డ్రాగన్ బోట్ ఛాంపియన్ షిప్ 2024, 2025 క్రీడల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాయలచెరువులో క్రీడాకారులను పరిచయం చేసుకుని, క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందించారు. క్రీడాకారులతో కలసి బోట్ లో పర్యటించి, సి క్యాప్ చైర్మన్ ప్రదీప్ నాయుడ్ని అడిగి క్రీడా వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ లో ఎంపికైన క్రీడాకారులను 2025 జనవరి 3 నుంచి 6 వరకు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటా రన్నారు. త్వరలోనే రాయల చెరువులో జాతీయ స్థాయి పోటీలు నిర్వహణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ యువతను ప్రోత్సహించే క్రమంలో క్రీడలను ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రదీప్ నాయుడు మాట్లాడుతూ ఢిల్లీ ఎంపికైన క్రీడాకారులు చైనాలో జరిగే



అంతర్జాతీయ పోటీలలో తలబడతా రన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, రాయలచెరువు నీటి సంఘ ఉపాధ్యక్షులు త్యాగరాజులు, జనార్దన్ చౌదరి, మాజీ ఎంపీపీ కేశవలు నాయుడు, ఉమాపతి నాయుడు, జేడీ జగన్, నరసింహారెడ్డి, కోర హరి ప్రసాద్ నాయుడు, సురేంద్ర నాయుడు, మధుసూదన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, సునీల్ యాదవ్, గిరిధర్ రెడ్డి, జేడీ జగన్, గిరిబాబు, మురళీమోహన్ రెడ్డి, రామచంద్రపురం మండలం తాసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో ఇందిరా, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఘనంగా ఏర్పాట్లు

**కుప్పం, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం మొదటి వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటించనున్న సందర్భంగా పట్టణ పరిధిలోని నందమూరి తారక రామారావు క్రీడా ప్రాంగణాన్ని పురపాలక సిబ్బంది అభివృద్ధి చేస్తూ, క్రీడా ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులను కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ పర్యవేక్షించారు. కుప్పం ముద్దు బిడ్డ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనను కుప్పం నియోజకవర్గంలోని నాయకులు,కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



**చిత్తూరు క్రైమ్ మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పోలీస్ అదునాతన సాంకేతిక పద్ధతుల్లో క్రైమ్ రేటును తగ్గించి చట్ట వ్యతిరేక కార్యక్రమలపై ఉక్కు పాదం మోపుతున్నట్లు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన ఏబీసీడీ అవార్డు అందుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్ ను పటిష్ట పరచి ప్రజల సహకారం తో శాంతి భద్రతలను స్థిర పరచడం జరిగినదని, జిల్లా అంతటా "స్మార్ట్ అలారం ప్యాడ్ లాక్స్" పంపిణీ చేసి ఇంటి దొంగతనాల నివారణకు అవగాహన కల్పిస్తున్నామని, ఇప్పటి వరకు సుమారు 10వేల లాక్స్ పంపిణీ చేశామని, మహిళా పోలీసులతో తరచు అవగాహనా సదస్సులు నిర్వహించి మహిళలు విద్యార్థినీలను చట్ట పరంగా చైతన్య పరచడమైనది. సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సులు నిరంతరం జరపడం జరుగుచున్నదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికలను జిల్లా నందు ఎంతో శాంతియుతంగా నిర్వహించి ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రజల ఆస్తులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ కౌంటింగ్ ప్రక్రియ జరిపించడం జరిగిందన్నారు. ఈ సం.లో 4 కోట్ల 46 లక్షల విలువైన 2085 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాదితులకు అందించడం జరిగింది. 2024వ సం.లో రూ.26,21,066 లను రికవరీ చేసి సైబర్ ఫ్రాడ్ బాదితులకు అప్పగించడం జరిగినదని, మద్యం తాగి వాహనాలు నడిపిన 651 మంది పట్టుబడగా వారికి ఒక్కొక్కరికి 10 వేలు చొప్పున 65.1 లక్షల రూపాయలు జరిమానా విదించడం జరిగిందని, కుటుంబాల కోసం ప్రత్యేకంగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ను ప్రారంబించామన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా చిత్తూరు జిల్లాను నిఘా నేత్రంగా తీర్చిదిద్దడానికి, ప్రజల భాగస్వామ్యంతో జిల్లా వ్యాప్తంగా 1500 కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, చిత్తూరు జిల్లాలో 38 మంది పోలీసు సిబ్బందికి యోగాసనాలు ప్రాణాయామంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఒక వారం రోజుల పాటు నిర్వహించడం జరిగిందని, మొగిలి ఘాట్ నందు రోడ్డు ప్రమాదాలు నివారించడానికి చిత్తూరు పోలీసు వారి ఇంటర్సెప్టర్ వాహనం

## జిల్లా పోలీస్ శాఖ పనితీరు భేష్

### - ఏబీసీడీ ప్రతిష్టాత్మకమైన అవార్డు సొంతం
### - ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు



ఏర్పాటు చేయడం జరిగిందని, నెంబర్ ప్లేట్లు సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించడానికి నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో బాగంగా 975 వాహనాలను గుర్తించి రూ.1,54,660 ఫైన్ విధించడం జరిగిందని,చిత్తూరు జిల్లా పోలీసు వారి వార్షిక నివేదిక చిత్తూరు జిల్లా పోలీసు వ్యవస్థ ప్రజల ధన, మాన, ప్రాణాలను, శాంతి భద్రతలను, ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో ఎల్ల వేళల, నిరంతరం శ్రమిస్తూ నేరాలను అరికట్టుటలో, నిరోధించడంలో తనదైన పంథాలో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందింది. చిత్తూరు జిల్లా పోలీసు వ్యవస్థ సాంకేతిక పరంగా అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ప్రజల రక్షణకు మరియు సేవకు మరింత చేరువవ్వుటకు సన్నద్ధం అవుచున్నది. విజిబుల్ పోలీసింగ్ పెంచే విధంగా, ప్రత్యేక కార్యాచరణలు చేపట్టి జిల్లా వ్యాప్తంగా వివిధ అంశాలపై ఎన్ఫోర్స్మెంట్ ను అమలుపరచాము. 2024 వ సంవత్సరం నందు సాధించిన ఫలితాలు, కార్యాచరణ వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి. లా అండ్ ఆర్డర్ చిత్తూరు జిల్లా నందు కమ్యూనిటి పోలీసింగ్ ను పటిష్ట పరచి శాంతి భద్రతలను పకడ్బంధీగా నిర్వహించడం జరుగుచున్నది. విజిబుల్, ప్రివెంటివ్ పోలీసింగ్ తో శాంతి భద్రతల పరంగా సున్నితమైన విషయాలకు సంభంధించిన సమస్యలను ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి సామరస్యంగా, చాకచక్యంగా పరిష్కరించడం జరుగుచున్నదన్నారు. గ్రామ ప్రాంతాల్లో, దూరం రహదారి పరిస్థితులపై ఆధారపడి, 15 నుండి 17 నిమిషాలు పడుతుంది. ఈ సమయ సరిహద్దులు, అత్యవసర సమయంలో వేగంగా స్పందించడానికి చిత్తూరు పోలీసులు ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ మీడియా సమావేశంలో అడిషనల్ ఎస్పీ డిఎస్పి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సహాయ మంత్రికి ఘన స్వాగతం

### - జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కేంద్రమంత్రి జాదవ్ ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి, స్వతంత్ర హెూదా ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జయదేవ్ కు తిరు పతి విమానాశ్రయంలో బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప మర్యాద పూర్వకంగా కలిసి శ్రీవారి శేషవస్త్రంతో సన్మానించారు.



## ఒక రోజు ముందే జనవరి నెల

# ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు

- ఒక రోజు ముందుగానే ఫింఛన్లను పంపిణీ చేస్తున్న కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న పలువురు పెన్షన్ లబ్దిదారులు
- డిసెంబర్ 31న తడ లో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ
- తడలో 5919 మంది ఎన్టీఆర్ భరోసా ఫించన్ లబ్దిదారులకు సుమారు రూ. 2.52 కోట్లు పంపిణీకి ఏర్పాట్లు: ఎంపీడీవో ఎం విజయ్ కుమార్

**తడ, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు జనవరి నెలలో పంపిణీ చేయాల్సిన చెల్లింపులు జనవరి 1 వ తేది నూతన ఆంగ్ల సంవత్సరం తొలిరోజు కావడం వలన రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 31 వ తేదీన మంగళవారం ఉదయం 6.00 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుందని తడ ఎంపీడీవో నెల్లూరు విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 31 వ తేదీన ఎన్టీఆర్ భరోసా ఫించన్లు ఏదైనా కారణం చేత తీసుకోని లబ్ధిదారులకు 02.01.2025 తేదీన వారి ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మంగళవారం జనవరి పెన్షన్ల పంపిణీ లో 5919 మంది ఫించన్ దారులకు సుమారు 2.52 కోట్ల రూపాయిలు పంపిణీ చేయవలసి ఉండగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే 31.12.2024 వ తేదిన పెన్షన్ల పంపిణీ చేపట్టాలని, అదే రోజు 100 శాతం ఫించన్లు పంపిణీ చేయాలని, దానికి అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జనవరి నెల ఫించన్లు ఒక రోజు ముందుగా 31.12.2024 న ఇస్తున్న విషయాన్ని ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలని, అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది తప్పకుండా ఆరోజు ఉదయం 6 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. జిల్లాలోని పలువురు పెన్షన్ లబ్ధిదారులు ఒక రోజు ముందుగానే ఫించన్ ఇస్తున్నందుకు కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ కూడా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని ఎంపీడీవో అధికారులకు స్పష్టం చేశారు. అలాగే గత నెలలలో ఏదేని కారణంతో ఫించన్ తీసుకోని వారికి ఈ నెల పించన్ మొత్తంతో కలిపి పంపిణీ చేయబడుతుందన్నారు. అలాగే నవంబర్ 2024 నెలలో జీవిత భాగస్వామి మరణించిన వారికి ఈ నెలలో కొత్తగా ఫించన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. కావున ఈ సమాచారం అందరికి తెలియచేయాలని తడ మండలంలోని 18 పంచాయతీలలో ఉన్న 12 మంది సెక్రటరీలకు మరియు 16 సచివాలయాల సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.



# కమ్మ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి సహకరిస్తా

### -శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** నగరంలో నిర్మించ తలపెట్టిన కమ్మ అభ్యుదయ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తానని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు తెలియజేశారు. ఆదివారం స్థానిక ఖాది కాలనీలోని కమ్మవారి అభ్యుదయ సంక్షేమ సంఘం బిల్డింగ్ నందు కమ్మవారి ఆత్మీయ సమావేశం.. ఆ సంఘం అధ్యక్షుడు పులిపాటి పురంధర నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాప్ చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా క్రీడల అభివృద్ధికి చేపట్టవలసిన అన్ని చర్యలు తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. అనంతరం ఆయన చేతుల మీదుగా 2025 సంవత్సర కాలమాల పట్టికను సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్మవారి అభ్యుదయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పులిపాటి పురంధర నాయుడు,కార్యదర్శి గురప్ప నాయుడు,కోశాధికారి తమ్మినేని వెంకటేశ్వర్లు,ఆర్గనైజింగ్ సెక్రటరీ వేమూరి జయరాం ప్రసాద్,ఊట్ల సురేంద్ర నాయుడు,ఆర్సి.మునికృష్ణ (కార్పొరేటర్) విశ్రాంత ఆర్డీవో భాస్కర్ నాయుడు,ప్రొఫెసర్ దేవసేన నాయుడు,మస్తాన్ నాయుడు, సుబ్బరాయుడు,భార్గవ్,లీలా కృష్ణమ నాయుడు,చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బాలికల హాస్టల్ అధ్వాన స్థితిపై ఎమ్మెల్యే ఆదిమూలం ఆరా

**- హాస్టల్ కు నడిచి కూడా వెళ్ళలేని రోడ్డు దుస్థితి**

**పుత్తూరు, పిచ్చాటూరు మేజర్ న్యూస్:** పిచ్చాటూరు ప్రభుత్వ బీసీ బాలికల సంక్షేమ హాస్టల్ దుస్థితిని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆరా తీశారు. ఆదివారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బీసీ సంక్షేమ హాస్టల్ పరిశీలించడానికి స్థానిక హైస్కూల్ వద్ద ఉన్న చెక్ పోస్ట్ వద్దకు చేరుకున్నారు. అక్కడే వేచి ఉన్న స్థానిక నాయకులు హాస్టల్ కు కారు వెళ్లే అవకాశం లేదని రోడ్డు బాగాలేదని, బైక్ పై వెళ్దామని సూచించారు.



బైక్ కూడా కొంత దూరం వెళ్లి నడపలేని పరిస్థితి లో బురద ఉందని, అక్కడ నుండి ఎమ్మెల్యే బైక్ దిగి బురదలో నడుచుకొంటూ హాస్టల్ కు చేరుకున్నారు. హాస్టల్ లోని తరగతి గదుల్లో పైకప్పు పెచ్చులూడి అధ్వానంగా, కిటికీలు, తలుపులు లేని గదులను పరిశీలిస్తూ వంటగదికి ఎమ్మెల్యే చేరుకున్నారు. వంటగదిలో పగిలిపోయిన కిటికీని ఎమ్మెల్యే పరిశీలిస్తుండగా ఈ కిటికీలో పాములు వస్తున్నాయి సార్.. వంట చేయాలంటే భయంగా ఉంది సార్.. అంటూ వంట కార్మికురాలు ఎమ్మెల్యే ఎదుట వాపోయింది. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా కార్పెట్ లు పంపిణీ చేశారు. కప్పుకోవడానికి దుప్పట్లు ఎక్కడ అని ఎమ్మెల్యే వార్డెన్ ను అడుగగా మంజూరు కాలేదని సమాధానం ఇచ్చారు. ప్లేట్లు, గ్లాసులు కూడా గత నాలుగేళ్లుగా ఇవ్వడం లేదని వివరించారు. ఈ కారణంగా ఇద్దరేసి ఒక ప్లేట్ లో భోజనం చేసే పరిస్థితిని ఎమ్మెల్యే చూసి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వెంటనే పక్కనే ఉన్న స్థానిక టిడిపి నేతల ద్వారా వెంటనే వంటగదికి కిటికీ మరమ్మత్తు, కొరత ఉన్న ప్లేట్లు ఇప్పించే ఏర్పాట్లు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే రుచి చూశారు.

**నిధులు మంజూరు చేయండి:** కలెక్టర్ కు ఎమ్మెల్యే విజ్ఞప్తిలి

అధ్వానంగా ఉన్న పిచ్చాటూరు బీసీ సంక్షేమ హాస్టల్ కు నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ను ఫోన్ ద్వారా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.హాస్టల్ దుస్థితి తో పాటు హాస్టల్‌కు దారి గురించి కలెక్టర్ కు పూసగుచ్చి నట్లు ఎమ్మెల్యే వివరించారు.వెంటనే నిధులు మంజూరు చేసి నిరుపేద హాస్టల్ విద్యార్థులను ఆదుకోవాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు. గత ప్రభుత్వంలో కూడా ఈ హాస్టల్ ను పరిశీలించానని, ఇప్పటివరకు ఎలాంటి మార్పు రాలేదని ఎమ్మెల్యే వాపోయారు. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం నియోజకవర్గంలోని 13 ఎస్సీ సంక్షేమ హాస్టళ్లకు 1.20 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా బీసీ సంక్షేమ హాస్టల్ లను కూడా అంచలంచెలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్ ఆసక్తిగా ఉన్నారన్నారని ఆయన స్పష్టం చేశారు. సీసీ రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ గీత, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇలంగోవన్ రెడ్డి, అరణీయార్ ఆయకట్టు చైర్మన్ రవి రెడ్డి, మాజీ ఎంపీపీ మురళి, తెలుగుదేశం పార్టీ నాయకులు బలరాం రెడ్డి, అరుల్ ప్రకాష్, రజని తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ఘనంగా ముగిసిన బాలోత్సవం

**- 163 పాఠశాలల నుండి 8,500 మంది విద్యార్థులు హాజరు**
**- 6 వేదికల పైన 30 అంశాల్లో పోటీలు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నిరంతరం చదువులు, పరీక్షలు ఒత్తిడిలో నిమగ్నమయ్యే విద్యార్థులు రెండు రోజులుగా ఉర్రూతలూగించే ఉత్సాహంగా బాలోత్సవంలో పాల్గొని ఆట,పాటలతో అలరించారు. తిరుపతి బాలోత్సవం పిల్లల పండుగ ముచ్చటగా మూడవ ఏడాది ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల సృజనాత్మకతకు అద్దం పట్టేలా సాగిన ఈ బాలోత్సవం రేపటి తరానికి స్వాగతం పలికేలా సాగింది. ఈ రెండు రోజులు పాటు తిరుపతి నగరంలోని నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ లో జరిగిన బాలోత్సవంలో 163 పాఠశాలల నుండి 8500 మంది విద్యార్థులు 6 వేదికలపైన 30 అంశాల్లో పోటీలలో పాల్గొని వారి వారి ప్రతిభను చాటుకున్నారు. బాలల మేధస్సుకు తార్కాణంగా నిలిచిన ఈ బాలోత్సవం పలువురుని ఆకట్టుకున్నది.

**బాలోత్సవం పోటీలు అంశాలు..** చిత్రలేఖనం, బొమ్మకు కథ వ్రాయడం, వ్యాసరచన, స్పెల్. బి, ఉక్తలేఖనం, ప్రపంచ,దేశ పటాలు, మెమొరి టెస్ట్, లేఖా రచన, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, ఏకపాత్రాభినయం, నాట్యం,నృత్యం, దేశభక్తి గీతాలాపన, ఇన్స్ట్రుమెంట్, ఫ్యాన్సీ డ్రెస్, చదరంగం, పదకేళి, తెలుగులో మాట్లాడటం, వక్తృత్వం, పద్యం భావం, కథ చెబుతాను ఊ కొడతారా,గణితం తర్కం,మట్టితో బొమ్మలు, కోలాటం, యోగా, శాస్త్రీయ సంగీతం వంటి పోటీలు నిర్వహించగా పిల్లలందరూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ రెండు రోజులు పాటు సాగిన ఈ బాలోత్సవంలో ఎందరో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ఔత్సాహికులు, బాలోత్సవం కమిటీ సభ్యులు, న్యాయనిర్ణేతలు పాల్గొని విజయవంతం చేశారు. ముగింపు సమావేశానికి పాస్ స్వచ్ఛంద సంస్థ మురళీ కృష్ణ, హెల్పింగ్ టు అదర్స్ ప్రతినిధి మణికంఠ, కోరా విజయ, ప్రభావతి ,కాశయ్య, రోటరీ క్లబ్ అధ్యక్షులు భాగ్యమ్మ, సుజిత్, ఏనుగు అంకమనాయుడు, సంకల్ప నాగరాజు, చెన్నూరు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం వ్యవస్థాపకులు మల్లారపు నాగార్జున, గౌరవ అధ్యక్షులు టెంకాయల దామోదరం, అధ్యక్షులు నడ్డి నారాయణ, ఉపాధ్యక్షులు సుంకర రెడ్డప్ప, కార్యదర్శి పయ్యావుల గురునాథం, కోశాధికారి పంచముఖేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు నెల్లూరు మునిలక్ష్మి, పద్మజ, తహసున్నీసా బేగం, ఓ.వి.రమణ,రఫి, కుప్పస్వామి, మన్నవ గంగాధర ప్రసాద్,శ్రీమన్నారాయణ,మన్యం నరసింహులు, నెమిలేటికిట్టన్న, యువశ్రీ, మురళి, పేరూరు బాలసుబ్రమణ్యం,ఆకుల మల్లేశ్వరరావు,సుభద్ర, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా రాష్ట్ర స్థాయి స్టేట్ స్కేటింగ్ క్రీడలు ముగింపు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు ఈనెల 28 29 తేదీలలో ఆంధ్రప్రదేశ్ స్పీడ్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి స్టేట్ పోటీలు ఘనంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు క్రీడా సముదాయం కోలాహలంగా మారింది అండర్ నాలుగు విభాగాల నుంచి అబోవ్ 16 విభాగాల వరకు బాల బాలికలకు వేరువేరుగా స్కేటింగ్ క్రీడలను నిర్వహించారు. పథకాలు పొంది విజేతగా నిలిచిన క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపిక కాబడ్డారు జనవరి 2025 సంవత్సరంలో మధురై లో జరుగు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు 50 మందికి క్రీడాకారుల దాకా ఎంపిక కాబడ్డారు క్రీడాకారులకు ఆంధ్రప్రదేశ్ స్పీడ్ స్కేటింగ్ అసోసియేషన్ తరఫున ఉచిత భోజన వసతి కల్పించారు. ఏపీ స్పీడ్ స్కేటింగ్ అసోసియేషన్ వారు పథకాలను మరింత ఆకర్షణీయంగా తయారు చేశారు. అందులో రాని రుద్రమదేవి ప్రతిమను ముద్రించి క్రీడాకారుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు విజేతగా నిలిచిన ప్రతి క్రీడాకారులు పథకాలు చూసి మరింతగా మురిసిపోయారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సిడిపిఓ పద్మజ, శ్రీనివాస్‌ఎస్ ఎస్‌ఎఫ్‌ఎఫ్‌ఐ జనరల్ సెక్రటరీ మురగానంద సౌత్ జోన్ సెక్రెటరీ జి ప్రతాప్ ఏపీ ఎస్‌ఎస్‌ఏ వైస్ ప్రెసిడెంట్ రమణ మహేష్ ఏపీ ఎస్ ఎస్ ఏ జాయింట్ సెక్రెటరీ సంతోష్ కుమార్ కర్ణాటక సెక్రటరీ మణికంఠ ఎస్‌ఎస్‌ఐ టెక్నికల్ హెడ్ గౌతమ్ మరియు పద్మజ పాల్గొన్నారు క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుణ్యానికి దోహదపడతాయని కోచ్ లు తెలిపారు క్రీడాకారులు వారి తల్లిదండ్రులు కోర్టులతో కిరాణా సముదాయం జనసంతోహంగా మారింది.



# జానపద వృత్తి కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** సనాతన ధర్మాన్ని ప్రతి ఇంటికి భజనమండలి సభ్యులు తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. తిరుపతి ఆధ్యాత్మిక శోభ మరింత ఉట్టిపడేలా నగర సంకీర్తన జానపద వృత్తి కళాకారుల సంఘం నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. జానపద వృత్తి కళాకారుల సంఘం జాతీయ సమావేశం ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ సంఘం జాతీయ గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను ఎన్నుకుంది. ఈ నేపథ్యంలో జాతీయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను ఆయన నివాసంలో కలిసి సన్మానించారు 2022 నుంచి హిందూ ధర్మప్రచార పరిషత్ లో కొత్త భజన మండళ్ళ నమోదును చేస్తామని టిటిడి ఉత్తర్వులు ఇచ్చినా అమలు పరచడం లేదని జానపద వృత్తి కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు యాదగిరి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అలాగే ధర్మప్రచార పరిషత్ లో రెండు లక్షల మంది సభ్యత్వం ఉందని కావున డిపిపి కార్యనిర్వాహక వర్గంలో తమకు ప్రాతినిథ్యం కల్పించాలని ఆయన కోరారు. జాపపదవృత్తి కళాకారుల సంఘంకు స్థలం కేటాయించి భవన నిర్మాణానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సనాతన ధర్మాన్ని ప్రతి ఇంటికి చేర్చాలని భజనమండళ్ళ సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. సనాతన ధర్మాన్ని ప్రజలకు చేరవేసేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు కృతనిశ్చయంతో ఉన్నారని ఆయన తెలిపారు. జానపద వృత్తి కళాకారుల సంఘం సమస్యలను టిటిడి ఛైర్మన్, ఈఓ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారు నరసింహులు నాయుడు, కార్యదర్శి మునేంద్ర, ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి, సహాయ కార్యదర్శి నారాయణ, నాగమల్లెలు, నగేష్, మహదేవ రావు, రవిచంద్రా రెడ్డి, జయప్ప, అంజలయ్య, వెంకటలక్ష్మీ, కవిత తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో పోటెత్తిన బోయకొండ

**- భక్తుల సౌకర్యాలు దగ్గరుండి పరివేక్షించిన ఈ.ఓ**

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం, భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. కార్తీకమాస అనంతరం వచ్చిన ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ అటు కర్ణాటక, తమిళనాడు నుండి భక్తులు అధికంగా వచ్చారు,భక్తులు ఉదయం నుండి క్యూలైన్లలో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి బారులు తీరారు.ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు ఉపకమీషనర్ ఏకాంబరం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఉచిత ప్రసాదాల వద్ద తోపులాటలు లేకుండా అందరూ క్యూలైన్లో వెళ్ళి ప్రసాదాలు తీసుకొనే విధముగా సిబ్బందిని ఆదేశించారు,అమ్మవారి బలిపీఠము వద్ద జంతుబలులను, అక్కడ గల సౌకర్యాలను,అలాగే తలల వేలం పాటవద్ద గల భక్తులతో చర్చించి,వేలం పాట సవ్యంగా జరుగుతున్నదా లేదా అనేవిషయాలపై, సిబ్బంది భక్తులతో మాట్లాడుతున్న తీరుపై భక్తులను అడిగి తెలుసుకున్నారు, కళ్యాణ కట్ట వద్ద భక్తులకు తలనీలాలు సమర్పించే భక్తులు టికెట్టు ద్వారానే తలనీలాలు సమర్పించాలనీ, ఎవరికీ అధనంగా పైకము చెల్లించవద్దని భక్తులకు తెలియజేశారు,కళ్యాణ కట్ట లో ఎవరైనాసిబ్బంది చేతివాటం ప్రదర్శినట్లు కార్యాలయం దృష్టికి వస్తే ఖచ్చితమైన చర్యలు ఉంటాయని కళ్మాణ కట్ట సిబ్బందిని హెచ్చరించడం జరిగింది. అంతే కాకుండా అనునిత్యం సమాచార కేంద్రం నుండి ఆలయ ప్రాంగణంలో జేబుదొంగలున్నారని,తమ విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని భక్తులకు హెచ్చరికలు చేశారు, ఎవరికైనా ఏదైనా అసౌకర్యం కలిగినా,ఎవరైనా పిల్లలు తప్పిపోయినా పరిపాలనా కార్యాలయం ఎదురుగా గల సమాచార కేంద్రంలో సంప్రదించాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆయన వెంట సూపరింటెండెంట్ రామనాథం,సుధాకర్ రెడ్డి,మణి తదితరులు ఉన్నారు.



# గొడ్డేరులో రహదారిని పరిశీలించిన దేవస్థానం అధికారులు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాస్టర్ ప్లాన్‌లో భాగంగా భక్త కన్నప్ప సేతు వంతెన నుండి ఎంజీఎం హెూటల్ పక్కన నదీ కట్ట మీదగా భరద్వాజ తీర్థం వరకు ఏర్పాటు చేయవలసిన 40 అడుగులు రోడ్ల మార్గాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డి. శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి. శ్రీకాళహస్తి మండల సర్వేయర్ పురుషోత్తం. దేవస్థానం ఈఈ మురళీధర్ రెడ్డి. డిఈ శ్రీనివాసులు రెడ్డి. దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు పరిశీలించి 40 అడుగులు రోడ్డు మార్గాన్ని సర్వే చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఒకచోట 17 సెంట్లు వరకు ప్రైవేట్ స్థలాన్ని గుర్తించారు. సదరు ప్రవేట్ స్థలాన్ని ల్యాండ్ అక్విజేషన్ ద్వారా తీసుకునేందుకు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది. దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా టీడీపీ సభ్యత్వ నమోదు



**కుప్పం, మేజర్‌న్యూస్‌:** మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో వార్డ్ కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు పిలుపు మేరకు కుప్పంలో కొనసాగుతున్న టిడిపి సభ్యత్వ నమోదులో భాగంగా కుప్పం పట్టణం 176వ బూత్, 13వ వార్డులో వార్డ్ అధ్యక్షులు లోకేష్, ప్రధాన కార్యదర్శి భరత్, బూత్ కన్వీనియర్ మణి, టిడిపి నాయకులు మునస్వామిలతో కలిసి తన బాధ్యతను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అధ్వానంగా కడపనత్తం రోడ్డు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్‌:** బైరెడ్డిపల్లి మండలంలోని దాదాపు 7 గ్రామాలకు వెళ్లే కడపనత్తం రోడ్డు అస్తవ్యస్తంగా తయారైందని గ్రామస్తులు వాపోతున్నారు. దీనిపై ప్రభుత్వాధికారులు ఎవ్వరు స్పందించడం లేదని, ప్రతిరోజు ఆటోలు ద్విచక్ర వాహనాలు యాక్సిడెంట్లు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాతూరు నత్తం, పాతపేట, కుప్పనపల్లి, టీఎన్ కుప్పం, కడప నత్తం, గౌనితిమేపల్లి, కడతాట్లపల్లి, వెంగంవారి పల్లి, కలిగట్ట తదితర గ్రామాలకు వెళ్లే రోడ్డును ఇకనైనా ప్రభుత్వాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి బాగు చేయాలని గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## శ్రీకాళహస్తి సెయింట్ జేవియర్ స్కూల్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్‌:** శ్రీకాళహస్తి పట్టణం సెంట్ జేవియర్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి పూర్వ విద్యార్థులందరూ హాజరు కావడం జరిగింది. అది బాల్యంలో అనుబంధం, అరమరికలు లేని స్నేహం. 20 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకున్న ఆ క్షణం మాటల్లో చెప్పలేని అనుభూతి కళ్లల్లో ఉప్పొంగిన సంతోషం ఈ ఉదయం కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూపులు ఫలించిన వేళ ఒకరి నొకరు పలకరింపులు. ఆప్యాయతతో ఆ లింగనాలు ఆప్యాయతతో ఆలింగనాలు ఈ భావోద్వేగ క్షణాలకు ఆదివారం శ్రీకాళహస్తి పట్టణం సెయింట్ జేవియర్ స్కూల్ వేదికైంది. 2004–2005 10 వతరగతి పూర్వ విద్యార్థిని విద్యార్థులు మరియు వారి గురువులు కలుసుకున్నారు. చిన్ననాటి చిలిపి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆనందించారు. ఆనాటి గురువులతో ఉన్న అనుబంధాలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అశోక్. వసంత్. శివ,రవి, నజీర్. అశ్విని. గాయత్రి నదియా కీర్తి, జ్యోత్స్న. శ్రీలక్ష్మి. వర్షిని. శశికళ. బాలాజీ. అనుదీప్. ప్రమోద్. కిషోర్. కళ్యాణ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జేవియర్ స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ షర్లిన్, పూర్వ ఉపాధ్యాయులు రవి. కేవీబీ పురం ఎంఈఓ హేమలత. శ్రీనివాసులు. లేఖనాదం. అనిత. కిషోర్. అరుణ తదితరాలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్‌కు క్యారం బోర్డ్ వితరణ



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్‌:** ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ కు క్యారం బోర్డును అఖిల భారతీయ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షుడు శంకర్ యాదవ్ వితరణగా అందజేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మురళీకృష్ణ,బాలచంద్ర, ఈసీ మెంబర్ నాగార్జునలకు ఆయన క్యారం బోర్డ్ తో పాటు చెస్ బోర్డును అందించారు. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ మాట్లాడుతూ సభ్యుల ఆటవిడుపు కోసం క్యారం బోర్డును స్పాన్సర్ గా అందించామన్నారు. ప్రెస్ క్లబ్ కు తమవంతు సహకరించడం ఆనందంగా ఉంది అన్నారు. నిత్యం పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు ఆటవిడుపు ఎంతో అవసరం అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మురళీకృష్ణ,బాలచంద్ర, సహాయ కార్యదర్శి విజయ్, ఈసీ మెంబర్ నాగార్జున, ప్రెస్ క్లబ్ సభ్యులు శేఖర్, భాస్కర్, రాజేష్, సోహెల్, నరసింహ, భారతీయ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షులు శంకర యాదవ్, వారి సహాయక బృందం తదితరులు పాల్గొన్నారు.

## బైకును ఢీ కొన్న ఆర్టీసీ బస్సు... యువకుడికి గాయాలు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో గల హెచ్‌పి పెట్రోల్ బంకు ముందర ఆదివారం మధ్యాహ్నం మూడున్నర గంటల సమయం లో పెద్దయల్లకుంట్ల గ్రామానికి చెందిన వెంకట్రమణ కుమారుడు సునీల్ కుమార్ తన సొంత పనుల నిమిత్తం చౌడేపల్లి కి వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా తిరుపతి నుండి పుంగనూరు వైపు వెళ్తున్న పుంగనూరు డిపోకు చెందిన ఆర్టిసి హాయర్ బస్సు నెంబర్ ఏపి 39 డబ్ల్యు బి 1135 నెంబర్ గల బస్సు సునీల్ కుమార్ వెళ్తున్న పల్సర్ బైక్ నెంబర్ ఏ.పి 39యస్.క్యూ.4197 నెంబర్ గల ద్విచక్ర వాహనాన్ని ఎడమవైపు గా సైడ్ తీసుకొనే సమయంలో తగిలింది. ఈ ప్రమాదం లో సునీల్ కుమార్ ద్విచక్రవాహనం క్రిందపడి పోవడమే కాకుండా అతని కుడి కాలు పై బస్సు చక్రం ఎక్కడంతో బలమైన రక్తగాయం అయ్యింది. వెంటనే స్థానికులు 108 ద్వారా క్షతగాత్రుడిని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆర్టిసి డ్రైవర్ బాలాజి తనంతటతానే చౌడేపల్లి పోలీస్‌స్టేషన్ కు వెళ్ళి లొంగిపోయాడు.

## ఎస్‌సిఆర్ ఎంప్లాయిస్ చైర్ పర్సన్‌గా కటారు మాధవి ఎన్నిక



**రేణిగుంట, మేజర్ న్యూస్‌:** రేణిగుంట ఎంప్లాయిస్ సంగ్ చైర్ పర్సన్ గా మాధవి లత రేణిగుంట. దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ రేణిగుంట శాఖ చైర్ పర్సన్ గా రేణిగుంట సిగ్నల్స్ అండ్ టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్మెంట్లో చీఫ్ ఆఫీసు సూపరింటెంట్ గా పనిచేస్తున్న కటారు మాధవి లతను శనివారం రేణిగుంట ఎంప్లాయిస్ సంఘ్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుంతకల్ డివిజనల్ అధ్యక్షుడు బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన రేణిగుంట బ్రాంచ్ –2 ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాధవి లత మాట్లాడుతూ నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వే మెన్, దాని అను బంధ సంస్థ సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఇటీవల నిర్వ హించిన ఎన్నికల్లో అఖండ విజయం సాధించడం గర్వకారణం అన్నా రు. భారతీయ రైల్వేలో మార్చి 31 2024 గణాంకాల ప్రకారం 237 మంది లోకో పైలెటతో సహా 99 వేల ఎనిమిది వందల తొమిది మంది మహిళా ఉద్యోగులు పనిచేయడం అభినందనీయమన్నారు మహిళా ఉద్యోగులు చేస్తున్న సేవలను గుర్తించి సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ నేషనల్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య ఆదేశాలతో గుంతకల్ డివిజనల్ అధ్యక్షుడు బాబు, సెక్రెటరీ కె ప్రభాకర్, నాకు రేణిగుంట చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మహిళగా ఎంప్లాయిస్ సంఘ్ చైర్ పర్సన్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా ఎంప్లాయిస్ సంఘ కార్మికులకు మహిళా ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి రైల్వే శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి తన వంతు సేవలందించడానికి అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు ఈ సమావేశంలో సంఘ్ నాయకులు వేదమూర్తి రాజన్ విజయ్ కుమార్ రూపేష్ ప్రదీప్ శివకుమార్ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## నాడు విద్యుత్ చార్జీలు పెంచి నేడు ధర్నాలా ?

**- టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య**



**పెళ్లకూరు మేజర్‌న్యూస్‌:** నాడు అధికారంలో ఉండగా విద్యుత్ చార్జీలు పెంచిన పాపం వై.యస్ జగన్ దేనని, ముఖ్యమంత్రి పదవి నుండి దిగిపోయే సమయంలో పెంచి నేడు విద్యుత్ చార్జీలు పై ధర్నాలు చేయడం విడ్డురంగా ఉందని మాజీ సీయం జగన్ పై టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని కొత్తూరు గ్రామం నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు పదిసార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపైన లక్ష ముప్పై కోట్ల రూపాయలు భారం మోపిన ఘనత జగన్‌దేనని అన్నారు. 2021 %-% 22 లో 980 కోట్లు, 2022–23 లో 8114 కోట్లు, 2023–24లో 11,886 కోట్లు పెంచారని వివరించారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు 2023 డిసెంబర్ నెలలో పెంచిన విద్యుత్ చార్జీలే అని అప్పట్లో ఎన్నికల కోడ్ రావడంతో విద్యుత్ సంస్థలు చార్జీల పెంపును తాత్కాలికంగా అమలు చేయకుండా నిలిపివేశారని అయితే ఎన్నికల అనంతరం అప్పుడు ఆమోదించిన చార్జీలే ఇప్పుడు విద్యుత్ సంస్థలు అమలు చేస్తున్నాయని, కూటమి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెంచలేదన్నారు. 2019 టీడీపీ ప్రభుత్వం దిగిపోయే సమయానికి మిగులు విద్యుత్తు ఉందని, కానీ జగన్ ప్రభుత్వం గత ఐదేళ్లలో లోటు స్థాయికి దిగజార్చిందని విమర్శించారు. 2019కి మునుపు తక్కువ ధరకు దొరికే విద్యుత్తు అధికారంలోకి వచ్చిన జగన్ డొల్ల కంపెనీలతో ఇష్టం వచ్చినట్లు అధిక ధరలతో కొని విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేశారన్నారు. రాష్ట్రంలో గాని పులివెందుల నియోజకవర్గంలో కానీ ఎక్కడైనా సరే ఒక్క ఎస్సీ ఇంటిలోనైనా సరే 200 యూనిట్లు ఉన్నవారికి ఉచిత కరెంటు ఇవ్వకుండా చార్జీలు వసూలు చేసినట్లు నిరూపిస్తే బహిరంగ క్షమాపణలు చెబుతామని సవాల్ విసిరారు. మళ్లీ మిగులు విద్యుత్తును సృష్టించేందుకు విండ్ హైడల్ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధమవుతున్నా యన్నారు. రాబోయే రెండు మూడేళ్లలో తక్కువ ధరకే ప్రజలకు విద్యుత్ సరఫరా చేసే రాష్ట్రంగా మన రాష్ట్రం నిలుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీ పెంచలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, నాయకులు బైనా సుబ్రహ్మణ్యం రెడ్డి, మురళి నాయుడు, కృష్ణమ నాయుడు వేణు రెడ్డి, పాలచూరు నరేంద్ర యాదవ్, మేకపిల్ల రవి, మెరుం చంద్ర, రాపూరు పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగు డబుల్ బొనాంజా.. సరిగమప పార్టీకి వేళాయరా

**– రేపు రాత్రి 10 గంటలకు సరికొత్త సీరియల్ చామంతి**

**– జనవరి 1న ప్రారంభం ప్రతిరోజూ రాత్రి 8:30 గంటలకు**

**తిరుపతి, మేజర్‌న్యూస్‌:** అనునిత్యం వినోదం పంచే కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు మరిన్ని వినోదభరిత కార్యక్రమాలతో 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూనే, నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమైంది. ఇటీవల ఖమ్మంలో ఘనంగా జరిగిన 'సరిగమప పార్టీకి వేళాయెరా' కార్యక్రమాన్ని డిసెంబర్ 31, రాత్రి 10 గంటలకు ప్రసారం చేయనుంది. ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్ట్‌తో సాగే సీరియల్స్ అంది స్తున్న జీ తెలుగు మరో ఆకట్టుకునే అంశంతో సాగే చామంతి సీరియ లును నూతన సంవత్సర కానుకగా అందిస్తోంది. 'సరిగమప పార్టీకి వేళాయెరా' డిసెంబర్ 31, సరికొత్త సీరియల్ చామంతి జనవరి 1న (బుధవారం) ప్రతిరోజూ రాత్రి 8:30 గంటలకు, మీ జీ తెలుగులో. చలాకీ అమ్మాయి అయిన చామంతి(మేఘనా లోకేష్) తన కుటుం బంతో ఊరిలో జీవిస్తుంది. చామంతి కుటుంబం ఆ ఊరిలో జమీం దారీ ఇంట్లో నమ్మకంగా పని చేస్తుంది. చామంతి తండ్రి – రామ చంద్రయ్య (ప్రభాకర్), తల్లి మూగ. చామంతి అక్క రోజా వాయుపుత్ర ఎయిర్లైన్స్లో ఎయిర్ హోస్టెస్గా పనిచేస్తుంది. ఇక జమీందారీ కుటుంబ సహాయంతో ఎదిగిన వ్యక్తి వాయుపుత్ర ఎయిర్లైన్స్ ఎండీ హర్షవర్ధన్. అరుణ్, ప్రేమ్ హర్షవర్ధన్ వారసులు. పల్లెటూర్లో ఉండే చామంతి హైదరాబాద్ ఎలా చేరుకుంది? చామంతి, ప్రేమ్ మధ్య ప్రేమ ఎలా చిగురిస్తుంది? రోజా హర్షవర్ధన్ ఇంటికి ఎలా చేరుకుంటుంది? వంటి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసారం య్యే చామంతి సీరియల్ చూడాల్సిందే. ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథాంశంతో చామంతి సీరియల్ ప్రేక్షకులను అలరించ నుంది. ఇటీవల ఖమ్మం వేదికగా జీ తెలుగు నిర్వహించిన న్యూ ఇయర్ స్పెషల్ ఈవెంట్ సరిగమప పార్టీకి వేళాయెరా కార్యక్రమాన్ని 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకు తూ ప్రసారం చేస్తోంది. యాంకర్ రవి, లాస్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సరిగమప గాయనీ గాయకులు జీ తెలుగు సీరియల్ నటీనటులతో పోటీపడ్డారు. మేఘసందేశం సీరియల్ నుంచి గగన్ (అభినవ్), భూమి (భూమి క), నిండు నూరేళ్ల సావాసం సీరియల్ నుంచి అమరేంద్ర (రిచర్డ్ జోస్), అరుంధతి (పల్లవి గౌడ), భాగమతి (నిసర్గ గౌడ), చిరంజీవి లక్ష్మీ సౌభాగ్య వతి సీరియల్ నుంచి మిత్ర (రఘు), లక్ష్మి (మహి గౌతమి) తదితరులు పాల్గొని అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకు న్నారు. ఈ వేదికపై ప్రతిభావంతులైన దివ్యాంగులను ప్రోత్సహించింది జీ తెలుగు. 2024 సంవత్సరానికి ఘనమైన వీడ్కోలు పలుకుతూ అభిమానుల కోలాహలంతో సాగిన ఈ కార్యక్రమాన్ని మీరూ మిస్ కాకుండా చూసేయండి.



## ఆలయ పరిసర ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉంచాలి- ఈఓ ఏకాంబరం



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని, దిగువపల్లి గ్రామంలో వెలసిన శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానంలో సి.సి కెమెరా ఆపరేటర్ సిబ్బంది నిర్వహించవలసిన విధుల గురించి కొన్ని సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉపకమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి మాట్లాడుతూ దేవస్థానము నందు సి.సి కెమెరా ఆపరేటర్లుగా పనిచేయు సిబ్బందికి తెలియజేయునది ఏమనగా 24-12-2024 వ తేది మంగళవారము రాత్రి ఒక అపరిచిత మహిళ రాత్రి మొత్తము దేవస్థాన గర్భాలయం ఎదురుగా వున్న పోతులరాజు వద్ద గల క్యూలైన్ కింద వున్న సంఘటన విషయమై విచారించామని, ఇక మీదట ప్రతిరోజు ఉద్యోగస్తులు తమ విధులకు ఉదయం 6 గంటల లోపు తప్పనిసరిగా హాజరై వారి మొబైల్ నందు జి.పి.యస్ ఫోటో తీసి బోయకొండ గ్రూపు నందు పోస్టు చేయవలెనని, విధులకు హాజరయినపుడు దేవస్థాన పరిసర ప్రాంతములు అంతయూ రాత్రి జరిగిన విషయములను ప్రతి సి.సి. కెమెరాల నందు పరిశీలించవలెనని, ఏదైనా సంఘటనల జరిగినట్లు మీకు కనిపించిన, అనుమానము వచ్చిన సదరు సంఘటన వీడియోలు డౌన్ లోడ్ చేసి కార్యనిర్వాహణాధికారి దృష్టికి కానీ, దేవస్థాన పర్యవేక్షణాధికారికి గానీ తెలియజేయవలెనని, ఇలాంటి సంఘటని దేవస్థానము నందు మొదటిసారి జరిగినందున మొదటి తప్పుగా భావించి ఆ సమయమున విదులు నిర్వర్తించు సిబ్బంది ప్రాణేష్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది అపరాధం కింద గోశాలకు ఐదు వందలు చెల్లించవలెనని ఆదేశించారు. ఇప్పటి నుంచి జాగ్రత్తగా మీ విదులను నిర్వర్తించవలెనని ఇకపై ఇలాంటి సంఘటనలు జరిగితే విధుల నుండి తొలగించబడునని తెలియజేశారు.ఏదైనా సంఘటనలు జరిగి ఉద్యోగస్తుల పర్యవేక్షణ లేనిచో సదరు ఉద్యోగస్తుల పై శాఖాపరమైన చర్యలు తీసుకోబడునని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ సన్మాన కార్యక్రమం విజయవంతం చేయండి



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కూటమి ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ ఘనమైన సన్మాన కార్యక్రమం విజయవంతం చేయడానికి.కార్వేటి నగరం మండలం జనసేన పార్టీ కార్యాలయంలో కార్యక్రమాలు సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కావలసిన ఏర్పాట్ల గురించి చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ నాయకులు విజయ్, చంద్రమౌళి, ప్రొద్దుటూరు వెంకటేష్, వెంకటేష్, మండి సురేష్ రెడ్డి, ప్రతాప్, టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, పట్టణ ఉపాధ్యక్షులు సూర్య నరసింహులు పాల్గొన్నారు.

## రైతుల మోటార్లు, స్టార్టర్లు చోరీని అరికట్టండి

**- తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు**

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గురుకుల పాలెం, కొమ్మన గుంట, గాప చేను, చిన్న కన్నలి తదితర గ్రామాలలో నిన్నటి దినం అనగా శనివారం రాత్రి స్టార్టర్లు బాక్సులు పగలగొట్టి చోరీ చేయడం, రైతులు వర్షం కారణంగా రాత్రివేళలో మంచు ప్రభావంతో పొలాల్లోకి పోకుండా ఈరోజు ఉదయం పొలాల్లోకి వెళ్లి చూడగా స్టార్టర్లు లేకపోవడంతో రైతులు ఆవేదనకు గురై వారి యొక్క సమస్యను ఫిర్యాదు పూర్వకంగా దాదాపు 30 నుంచి 40 మంది రైతులు వారి బాధను విన్నవించుకోవడం జరిగింది. అంతేకాకుండా కాసరం నుంచి తెలుగు గంగ కాలవపైన మోటర్లు స్టాటర్లుకు కూడా రక్షణ కల్పించాలని తొట్టంబేడు మరియు టూ టౌన్ పోలీస్ వారు విచారణ జరిపి చోరీ చేసిన వారిని గుర్తించి రైతులకు న్యాయం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు కోరారు.

## తులసి నాదం నాయుడుకు సత్కారం



**పలమనేరు మేజర్‌న్యూస్ :** 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు ఈ తులసి నాదం నాయుడు ను ఘనంగా సత్కరించారు. భాషోద్యమ సదస్సులో వక్తలు పాల్గొని బాషా రక్షణకు తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. పాఠశాల స్థాయిలో అన్ని యాజమాన్య పాఠశాలల్లో తెలుగు మాధ్యమంలోనే బోధించాలని ప్రభుత్వ ఉద్యోగాలలో తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ప్రాధాన్యత నివ్వాలని నామఫలకాలు తెలుగులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సచివాలయం నుండి రాష్ట్ర సచివాలయం వరకు పరిపాలన తెలుగులో జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు. ముక్తేశ్వరరావు ఐఏఎస్ ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు డాక్టర్ సామల రమేష్ బాబు ఆచార్య, మునిరత్నం నాయుడు, చలపాక ప్రకాష్, తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

## తెదేపా సభ్యత్వనమోదులో మాజీ సర్పంచ్

**నాయుడుపేట మేజర్ రూరల్ న్యూస్:** తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు సభ్యత్వం తీసుకొని , పార్టీ సభ్యత్వం కార్యక్రమం పాల్గొని స్థానిక యువతకి సభ్యత్వాలు అందజేసిన నాయుడుపేట మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మ, తెలుగు యువత జిల్లా ఉపాధ్య క్షులు అవధానం సుధీర్, చెరువు గోపాల్, స్థానిక నాయకు లు కడింపాటి తిరుమల రావు, కందుకూరు కిషోర్, చెన్నారెడ్డి సుబ్బారెడ్డి, రఫీ, సాయి హేమంత్, నవీన్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



## మంచు మోహన్ బాబు నుంచి నాకు ప్రాణహాని!



**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం, రంగంపేట లోని శ్రీ విద్యానికేతన్ విద్యాసంస్థల అధినేత మంచు మోహన్‌బాబు నుండి తనకు ప్రాణహాని ఉందని, తనకు రక్షణ కల్పించాలని ప్రజా సంకల్ప వేదిక తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు,బాలాజీ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సమితి అధ్యక్షుడు ఏల్పూరి చెంగల్ రాయులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యా నికేతన్ సంస్థను అడ్డుపెట్టుకుని మోహన్ బాబు చంద్రగిరి మండలం 4 రెవెన్యూ గ్రామాల కూడలిలో చుట్టూ ఉన్న వాగు,కుంటలను అక్రమంగా కలుపుకుని ప్రహరీ గోడలు నిర్మించి ఆక్రమణ చేస్తున్నారని ఆరోపించారు. నాగపట్ల సర్వే నంబరు 10/2 నందు వాగు పోరంబోకు భూమి నందు ప్రైవేట్ హాస్టల్లో మురికి నీరు అలాగే విద్యానికేతన్ హాస్టల్ లో మురికి నీటి శుద్ధి కోసం ఎస్ టి పి ప్లాంట్ నిర్మాణం తన ఖర్చుతో భరిస్తానని అప్పటి జిల్లా కలెక్టర్ ను మభ్యపెట్టి..మోహన్ బాబు అక్రమ అనుమతులు పొందాలని తెలిపారు.ఇప్పుదేమో ఎంపీ లాడ్స్ నిధులు,తుడా సొమ్ముతో వాగు పోరంబోకు భూమి పూడ్చి నిర్మాణం చేపట్టినందున,తాను హైకోర్టులో అతనిపై కేసు వేయడం జరిగిందన్నారు.దీనిని జీర్ణించుకోలేని మోహన్ బాబు తనపై చంద్రగిరి పిఎస్ లో తప్పుడు ఫిర్యాదుతో అక్రమ కేసులు పెట్టారని వాపోయారు. వీటన్నిటిని అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో న్యాయబద్ధంగా తాను ఎదుర్కొంటానని,అంతే తప్ప అక్రమాలను సహించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.ఇదే కాకుండా పుల్లయ్య గారి పల్లె సర్వే నెంబర్ 14 లోని రోడ్డు పోరంబోకు భూమి గ్రామ పటం నందు వాగు భూమిగా ఉందని, ఆ భూమి పేదల పట్టాల పేరుతో అనాధీనంగా మార్చుకుని శిరిడి సాయిబాబా గుడి,అన్నదానం, వృద్ధాశ్రమం పేరుతో మోహన్ బాబు చైర్మన్గా సాయినాథ సేవా సమితి పేరుతో 159/2013 సంకేతో రిజిస్టర్ చేసుకుని ప్రభుత్వ మార్కెట్ రేటు కన్నా చాలా తక్కువ ధరకు ఆ విలువైన భూమిని దక్కించుకున్నారని మండిపడ్డారు.పుల్లయ్యగారి పల్లి సర్వే నెంబర్ 5 వాగు పోరంబోకు భూమినీ చట్ట విరుద్ధంగా కొనుగోలు చేయడమే కాకుండా తుడా అనుమతులు రెవెన్యూ కన్వర్షన్ లేకుండా ఆ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు.దీనిపై 2020లో అప్పటి ఎమ్మార్వో నోటీసులు పంపి ఆ బిల్డింగ్ తొలగింపునకు ప్రొసీడింగ్స్ ఇస్తే.. హైకోర్టుకు వెళ్లి టెక్నికల్ కారణాలు చూపి ఆ ప్రొసీడింగ్స్ ను మోహన్ బాబు రద్దు చేసుకొచ్చారని తెలిపారు. దీనిపై తాను మూడు నెలల క్రితం హైకోర్టులో కేసు వేయడం జరిగింది అన్నారు.దీనిని జీర్ణించుకోలేని మోహన్ బాబు తనపై రంగంపేటలోని లేడీస్ హాస్టల్ లో విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించాలని చంద్రగిరి పిఎస్ లో తప్పుడు కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకే ఈ సమాజంలో రక్షణ లేకపోతే ఎలా అంటూ ప్రశ్నించారు. నీటి వనరుల భూములు ఆక్రమణకు గురి అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కావున తాను ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రికి ఫిర్యాదులు పంపినట్లు ఆయన తెలిపారు.

## జాతీయ స్థాయి కయాక్‌లో ఏపీకి అరుదైన విజయం

**– సి క్యాప్ అసోసియేషన్ అధ్యక్షులు బలరామ నాయుడు**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** 3వ జాతీయ స్థాయి కయాక్ జలక్రీడలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు అరుదైన విజయం కైవసం చేసుకున్నందుకు ఎంతో గర్వంగా ఉందని సి క్యాప్ అసోసియేషన్ అధ్యక్షులు బలరామనాయుడు అన్నారు. రాయలచెరువు కట్ట పైన డ్రాగన్ బోటింగ్ రాష్ట్ర జట్టుకు నిర్వహిస్తున్న శిక్షణ సమయంలో ఆయన విలేకరులతో




ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జట్టు సాధించిన విజయాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ వారి సహాయ సహకారంతో ఉత్తరాఖండ్ రిషికేశ్ సమీపంలోని శివపురిలో జరిగిన 13 వ కెనాయ్ నేషనల్ ఛాంపియన్‌షిప్ 2024 లో 3 వ జాతీయస్థాయి కయాక్ పోటీల నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు ఎంతో ఉత్తమ ప్రతిభ చూపి అందరి దృష్టిని ఆకర్షించిందన్నరు.నగిడి గాయత్రి దొడ్డి, చేతన భగవతి,కొల్లకాని విష్ణు,నగిడి రాజేష్ జాతీయస్థాయి జట్టుకు అర్హత సాధించారని వివరించారు.వీరిలో నగిడి రాజేష్ పురుషుల కెనాయ్ విభాగంలో కాంస్య పతకం సాధించారని తెలియజేశారు. నిరంతర శ్రమ ,కార్యదక్ష, అనిత రసాధ్యమైన ప్రాక్టీస్ వీరి విజయానికి దోహద పడిందన్నారు.కోచ్ లు నేర్పిన క్రీడ మెలుకవులు వీరిని విజయానికి దగ్గర చేశాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ చైర్మన్ అనిమినేని రవికుమార్ అందించిన సహకారమే వారికి కొండంత అండగా నిలిచిందన్నారు. జాతీయస్థాయికి అర్హత సాధించిన కెనాయ్ క్రీడాకారులను సి క్యాప్ అసోసియేషన్ చైర్మన్ ప్రదీప్ నాయుడు, కోచులు అభినందించారు.

## అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం

**కేవీబీపురం, మేజర్ న్యూస్:** కెవిబి పురం మండలం సిద్ధం నాయుడు కండ్రిగ గ్రామ పంచాయతీలో కెవిబి పురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామాంజులు నాయుడు సహకారంతో సిమెంట్ రోడ్డు వేస్తున్న సందర్భంగా గత ప్రభుత్వంలో అభివృద్ధి అనేది లేకుండా పోయింది కూటమి ప్రభుత్వం రాగానే ప్రతి పంచాయతీలోనూ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి పంచాయతీలో ప్రజలు కూడా ఎంతో సంతోషంగా అభివృద్ధి అంటే చంద్రబాబు అంటే అభివృద్ధి అని నిరూపించారని తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటుతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్ రెడ్డి సిద్ధం నాయుడు కండ్రిగ మాజీ సర్పంచ్ వెంకటేష్ గోవిందరాజులు సీనియర్ నాయకులు ఢిల్లీ నాయుడు మదు నాయుడు నాగూరయ్య జగదీష్ రాయపేడు నాగరాజు రెడ్డి వగత్తూరు బూతు ఇంచార్జ్ వెంకటేష్ చక్రపాణి నాగూర్ పంచాయతీ రాజ్ అధికారి పవన్ హౌసింగ్ అదికారీ దినేష్ గ్రామ పంచాయతీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 20 ఏళ్లు పూర్తి చేసుకున్న జైన్ సంఘం ఉచిత కంటి వైద్య శిబిరం : సుభాష్ జైన్




**చిత్తూరుఅర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు నగరంలోని రాముల వారి గుడి వీధిలో గల జైన్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తిరుపతికి చెందిన ఎస్వీ అరవింద్ కంటి ఆసుపత్రి లోని ప్రసిద్ధిగాంచిన వైద్యులతో 93 మంది బాధితులకు కంటి పరీక్షలు నిర్వహించి 27 మందికి ఉచితంగా ఆపరేషన్ చేయడానికి ఎంపిక చేసి తిరుపతికి పంపారు. జైన్ సంఘం ప్రతినిధి సుభాష్ జైన్ మాట్లాడుతూ.. 2004 సం.లో ప్రారంభి గత 20 సం.లుగా పేదలకు ఉచిత కంటి వైద్యం అందించడం మాకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఆయన అన్నారు.ప్రతి నెల చివరి ఆదివారం ఉదయం నుంచి పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి పూర్తిగా చికిత్స అందించి ఇంటికి వచ్చేంత వరకు ప్రతి వైద్య ఖర్చులు తామే భరిస్తామని అన్నారు. 2024వ సంవత్సరం డిసెంబర్ నెల చివరి ఆదివారం మాకు ఎంతో ప్రత్యేకమైన ఉచిత కంటి వైద్య శిబిరం అన్నారు. నేటితో జైన్ సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య కంటి శిబిరం నిర్వహించి 20 ఏళ్లు పూర్తి చేసుకున్నట్లు ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిన మా జైన్ సంఘం కుటుంబానికి, ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించడానికి ముందుకు వచ్చిన అరవింద్ కంటి ఆసుపత్రి నిర్వాహకులకు, వైద్యులకు, 20 సంవత్సరాలుగా నిరంతరాయంగా మమ్మును ఆదరించి సహకరించిన చిత్తూరు ప్రజలకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# మెగా జాబ్‌మేళా పోస్టర్స్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్, సిడాప్, డిఆర్డిఏ, పంచాయతీరాజ్ సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 3వతేదీ శుక్రవారం టీటీడీ కళ్యాణ మండపం, నారావారిపల్లి (టిటిడి కళ్యాణ మండపం, నారావారిపల్లి, చంద్రగిరి మండలం, తిరుపతి జిల్లా)లో జరగబోయే మెగాజాబ్ మేళా కొరకు ఆదివారం పులివర్తి నాని ఎమ్మెల్యే, చంద్రగిరి నియోజకవర్గం చేతుల మీదుగా మెగా జాబ్ మేళా పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగినది. ఇందులో భాగంగా పులివర్తి నాని మాట్లాడుతూ చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకుల కోసం 20 బహుళ జాతీయ కంపెనీలలో 1200పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. తిరుపతి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి, ఆర్.లోకనాథం మాట్లాడుతూ జిల్లాలోని ఐదవ తరగతి పైన చదువుకున్న, పదవతరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో, బిటెక్, లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ మెగాజాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు కింద తెలిపిన రిజిస్ట్రేషన్ లింక్‌లో తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను అని తిరుపతి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి, ఆర్.లోకనాథం, ఒక ప్రకటనలో తెలియ జేశారు. రిజిస్ట్రేషన్‌కు https://naipunyam.ap.gov.in రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ 02-01-2025, ఇతర వివరములు కొరకు 9160912690, 90305 27060, 91775 08279 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో శోభన్ బాబు, పిడి, డిఆర్డిఏ, వెంకటరమణ, జిల్లా ఉపాధి కల్పనాధికారి, ఆర్.లోకనాథం, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, మహేష్, కోఆర్డినేటర్, apssdc, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# బోల్తా పడిన కూరగాయల మినీ లారీ

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** చింతామణి నుండి కూరగాయలతో చంద్రగిరికి వెళుతున్న మినీ లారీ బెంగళూరు- నాయుడు పేట జాతీయ రహదారిపై పి కొత్తకోటసమీపంలో చౌటపల్లి గ్రామం వద్ద మినీ లారీ అతివేగంతో వెళుతున్న లారీ టైర్ పంచరై అదుపు తప్పి బోల్తా పడింది మినీ లారీలో ప్రయాణిస్తున్న డ్రైవర్, క్లీనర్ స్వల్ప గాయాల పాలయ్యారు. టీం అంబులెన్స్ సిబ్బంది వైద్యం చేశారు ఇందులో నాలుగు లక్షల రూపాయలు కూరగాయలు ఉన్నాయని లారీ బోల్తా పడడంతో 50వేల రూపాయలు కూరగాయలు నష్టపోయామని లారీ ఓనర్ చెప్పాడు రోడ్డుపై పడి ఉన్న కూరగాయలని ఎన్‌హెచ్‌ఐ, ద్విచక్ర వాహనదారులు, చవటపల్లి గ్రామస్తులు వేరే వాహనాలలో తరలించారు. రోడ్డు మధ్యలో బోల్తా పడిన లారీని ఎన్‌హెచ్‌ఐ క్రేన్ సాయంతో పక్కకి జరిపి వాహనాలకు దారి ఏర్పరిచారు.





# నేడు మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేడు తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్‌కార్డు జతపరిచి, పని చేయు ఫోన్ నంబర్లను పొందు పర్చాలని కమిషనర్ తెలిపారు.



# హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయాలని కార్వేటినగరం మండల కన్వీనర్ రోశయ్య ఆధ్వర్యంలో ఆదివారం వెదురుకుప్పం మండలంలో కరపత్రాలు పంపిణీ చేశారు. జనవరి 5వ తేదీ జరగనున్న హైందవ శంకరం కార్యక్రమానికి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. హైందవ శంఖారావ జనజాగరణ కార్యక్రమాన్ని మండలంలో నిర్వహించారు. కార్యక్రమంలో కార్వేటినగరం కండ సహిత జూనియర్ రోహిత్ రాజు, కండ సహకార్య వాహ మనోహర్ రెడ్డి, చిత్తూరు జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్, మాజీ మండల బిజెపి అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, మండల అధ్యక్షుడు అశోక్, వెదురుకుప్పం మండలం అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి అన్న బాలాజీ రెడ్డి, లోకనాథ్ రెడ్డి పాల్గొన్నారు.



# చిత్తూరు జిల్లా గాండ్లకుల పూర్వవైభవానికి కృషి

**కుల కమ్యూనిటి భవన స్థల కేటాయింపుకై చర్యలు**

**శాసనసభ్యులు గురజాల జగన్మోహన్**

**శాసనసభ్యులను కలసిన చిత్తూరు జిల్లా గాండ్ల ఉద్యోగుల సంఘ నాయకులు**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు పెద్దపీట వేసి వారిని అన్ని విధాల ఆదుకోవడం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నారని ఆయన ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ఉన్న గాండ్ల కులస్తుల సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు సాగి గాండ్ల కులస్తుల పూర్వ వైభవానికి కృషి చేస్తానని చిత్తూరు శాశసభ్యులు గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. ఆదివారం చిత్తూరు జిల్లా ఎజిటియుపిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గిరి శ్రీనివాస్ నేతృత్వంలో ఆ సంఘ నాయకులు స్థానిక చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్‌మోహన్ కలిసి గాండ్లకుల సంక్షేమం కొరకు, గాండ్ల కుల ఉద్యోగుల ఉపాధ్యాయుల పెన్షనర్ల హక్కులకై అనేక అంశాలపై చర్చించి సమస్యలను పరిష్కరించవలసిందిగా ఆయనకి వినతి పత్రం ఇచ్చారు. అలాగే గాండ్లకుల సంప్రదాయక, సాంస్కృతిక పూర్వ వైభవాలకి అనాదికాలం నుండి చిరునామాగా చిత్తూరు జిల్లా ఉన్నదని ఆయనకి గుర్తు చేశారు. జిల్లాలో కుప్పం నియోజకవర్గంలో మెజారిటీ ఓట్ల శాతం గాండ్లకులానికి సంబంధించినదేనని, వారిని గౌరవించాలని ఆయనని కోరడమైనది. గాండ్లకుల కార్యక్రమాలు నిర్వహించడానికి చిత్తూరు జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో కులానికి కమ్యూనిటీ భవనాన్ని, అవసరమైన స్థలాన్ని కేటాయించవలసిందిగా ఆయనకి రాతపూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా జనవరి నెలలో నిర్వహించు భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జన్మదిన దినోత్సవానికి అవార్డుల పురస్కారవితరణ కార్యక్రమంలో పాల్గొనాలని అఖిలగాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమసంఘం, బిసి సంక్షేమ సంఘాల తరఫున ఆహ్వానించారు. ఎంఎల్ఏ జగన్మోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతూ వారి అభ్యున్నతి కోసం అనేకసంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నారని బీసీల అందరిని ఆర్థికంగా ఆదుకోవడం కోసం కార్పొరేషన్ల ద్వారా ఆదుకుంటున్నారన్నారు. అలాగే బీసీలలోని అన్ని కులాలను తప్పక ఆదుకునేందుకు ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నారన్నారు. తన గెలుపులో భాగస్వాములుగా మీకులం ఉండడం నేనెప్పటికీ మర్చిపోనని, తప్పనిసరిగా బీసీ కులాల కమ్యూనిటీ భవనా నికి స్థలాలు కేటాయించేట ప్పుడు గాండ్ల కులానికి కూడా మొదటగా స్థలాన్ని కేటాయించేటట్లు ప్రయ త్నం చేస్తానని హామీ ఇచ్చారు. అలాగేసావిత్రి బాయి పూలే జన్మదినోత్సవ సంబరాల లో అవార్డుల వితరణ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏజిటియూపి ఏస్ఏస్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఏ.ఆర్ కుమార్, రాష్ట్ర కోశాధికారి ఆర్కాట్ హేమాద్రి, మోహన్ శెట్టి జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీపతి ఎన్, గాండ్లకుల పెద్దలు బి.ఈ. శివకుమార్, రిటైర్డ్ జిల్లా అగ్నిమాపక అధికారి కుప్పయ్య, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కృష్ణకుమార్, పళని, నీరజాక్షులు, భాస్కర్, పన్నీరు శెల్వం, జగదీష్, డిల్లీ ప్రసాదు, బాలసుబ్రహ్మణ్యం, విజయ భాస్కర్, ఏజటియూపిఎస్-ఎస్ రాష్ట్ర ముఖ్యులు గిరిశ్రీనివాస్ పాల్గొన్నారు.




జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ప్రజా వేదికలో మూడుసార్లు అర్జీ ఇచ్చిన
# పట్టించుకోని రెవెన్యూ అధికారులు

- రెవెన్యూ సదస్సులో మాత్రం పరిష్కారం దొరుకుతుందా...?

**పుత్తూరు, (పిచ్చాటూరు) మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నిర్వహించిన మొట్టమొదటి ప్రజావేదికలో భూ సమస్య పరిష్కారం కోసం ఇచ్చిన అర్జీకి ఇంతవరకు అతిలేదు చితి లేదు మరి నేడు జరుగు రెవెన్యూ సదస్సులో మాత్రం పరిష్కారం దొరుకుతుందన్న నమ్మకం లేదని అడవి కొడియంబేడు గ్రామానికి చెందిన లేట్ మునస్వామి నాయుడు భార్య దమయంతి వాపోతున్నారు. వివరాల్లోకెళితే జూలై నెల 24వ తేదీ జరిగిన మొట్టమొదటి ప్రజా వేదికలో సర్వే నెంబర్ 90 - 6 లోని 20 సెంట్లు భూమి గ్రామానికి చెందిన కొందరు ఆక్రమణ చేసినట్లు, దాంతో తన భూమికి వెళ్లడానికి దారి సైతం లేకుండా పోయిందని అర్జీ ఉంచుకున్నారు. అప్పటిదాకా రాత్రి పూట మాత్రమే గ్రామనత్తం ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు నిర్మించిన కబ్జాదారులు, రెవిన్యూ అధికారులతో ములకత్తై వారికి బుట్ట చెప్పాల్సిన లంచం ఇచ్చుకొని అప్పటినుండి యదేచ్చగా పగటిపూటే నిర్మాణ పనులు కొనసాగించి పూర్తి చేసుకున్నాడు. మా సొంత భూమికి దారి లేకుండా చేస్తున్నారని అర్జీ ఇచ్చి న్యాయం చేయమన్నందుకు మాపై దుర్భాషలాడుతూ దౌర్జన్యానికి పూనుకున్నాడు కబ్జాదారుడు. సొంత భూమి ఉన్న మాకు న్యాయం జరగకపోగా ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు కట్టుకొని మాపై దౌర్జన్యాలకు దిగుతున్న వారి దే రాజ్యాంగ జరుగుతున్నది. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు కుంటి సాకులు చెప్పకుండా రెవెన్యూ సదస్సులోనైనా న్యాయం చేస్తారా అని ఆమె ప్రశ్నిస్తోంది.

## గ్రంథాలయాలను పాఠశాలలకు అనుసంధానించాలి

**పలమనేరు మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలను పాఠశాలలకు అనుసంధానించి మనుగడ సాగించేలా కృషి చేయాలని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు గోనుగుంట్ల కోటేశ్వరరావుకు తెలుగు సాహిత్య సంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసేనాల నాయుడు వినతి పత్రం అందించారు. ఆదివారం గుంటూరులో వారిని కలసి గ్రంథాలయాలలోని ఖాళీలను భర్తీ చేయాలని గ్రంథాలయాలలో తెలుగు భాష పఠన పోటీలు నిరంతరం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలసుబ్రమణ్యం, చాణిక్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

కాకినాడలో జనవరి 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరగబోవు యుటిఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయడం కోసం జరుపుతున్న ప్రచార యాత్రలో భాగంగా ప్రచార జాతా ఆదివారం పుంగనూరు నుండి పలమనేరుకు చేరుకుంది. సీనియర్ నాయకులు తాజుద్దీన్, యూటీఎఫ్ పతాకావిష్కరణ చేశారు. ఈ స్వర్ణోత్సవ మహాసభలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, దేశవ్యాప్తంగా విద్యావేత్తలు హాజరవుతారు. ఈ మహాసభలలో ప్రధానంగా విద్యా విధానానికి తీవ్ర నష్టం కలిగించే 117 జీవో రద్దు, ప్రభుత్వ విద్యారంగ బలోపేతం, సి.పి.ఎస్ రద్దు, వీటితోపాటు పలు అంశాలను చర్చించి తీర్మానం చేసి ఆ పత్రాలను విడుదల చేయడం జరుగుతుంది. ఈ మహాసభలకు పలమనేరు డివిజన్ పరిధిలోని ఉపాధ్యాయులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపు ఇవ్వడం జరిగింది. అనంతరం ర్యాలీగా బయలుదేరి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ధారణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీ.వీ రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన




కార్యదర్శులు సోమశేఖర్ నాయుడు, మణిగండన్, జిల్లా నాయకులు నిర్మల,ప్రకాష్, కృష్ణమూర్తి, ప్రసన్నకుమార్, బాబు, డివిజన్ నాయకులు ఈశ్వర ప్రసాద్,దయానంద, భాస్కరయ్య, గురుమూర్తి, సాలేహా, రామ్మోహన్, షణ్ముగం, రుక్సానా బేగం, వెంకటేశ్వర్ రెడ్డి, గురునాథం, శ్రీధర్ యాదవ్, గౌస్ బాషా, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారుే.లా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలసుబ్రమణ్యం, చాణిక్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుడు గెరిగ నాగరాజను పరామర్శించిన పార్టీ జిల్లా అధ్యక్షులు



**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:**-మండల బీజేపీ అధ్యక్షుడు గెరిగ నాగరాజ కుటుంబ సభ్యులను చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీష్ నాయుడు పరామర్శించారు.గెరిగ నాగరాజ తల్లి గెరిగ చిన్నక్క అంతిమయాత్ర కార్యక్రమానికి హాజరు అయ్యారు. ఆమెకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను, బిజెపి నాయకులు గెరిగ నాగరాజను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.గెరిగ చిన్నక్క మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీష్ నాయుడు మాట్లాడుతూ గెరిగ చిన్నక్క మృతి తీరని లోటని అన్నారు.గెరిగ నాగరాజ కుటుంబ సభ్యులకు బిజెపి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాదారి లోకేష్, నానబాల కుమార్, వెంకటరమణ నాయుడు, శేషాద్రి నాయుడు, గోపికృష్ణ, వి. సుధాకర్ రెడ్డి, అశోక్, చంద్రయ్య, రేవతి, మంగమ్మ, హరిప్రసాద్, సుబ్బరామయ్య పాల్గొన్నారు.